# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*

*****************************************************************************

Feb. 1985



*****************************************************************************

తెలుగు కళాసమితి సభ్యులుగా చేరండి! చేర్పించండి! Appl. FORM ON P.3.

*****************************************************************************

NON-PROFIT
ORG
U.S. POSTAGE
PAID

TO:

Feb.
1985

**ADDRESS CORRECTION REQUESTED**

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

సంపుటి 2: ఫిబ్రవరి 1985 సంచిక: 2

**The Telugu Fine Arts Society, Inc.**
**(A Not for Profit Corporation)**
**77 Hillcrest Avenue, Morristown, N.J. 07960**

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1984 - 1986**

*President*
Dr. Rama K. Jonnada
(201) 267-1764

*Vice President*
Mrs. Bharathi Kondisetti
(201) 328-0759

Secretary
Mr. Ram A. Manchi
(718) 232-1956

*Treasurer*
Dr. Muralikrishna Akkapeddi
(201) 267-7424

**Committee Chairpersons**

*Cultural*
Mrs. Vijaya Chalikonda
(201) 873-2420

*Educational*
Mr. Sankara Rao Polepalli
(201) 445-3279

Literary
Dr. K.V. Rao
(718) 886-4647

*Philanthrophic*
Dr. Raja Rao Bandaru
(201) 821-4268

*Social*
Mrs. Jagadamba Bangaru
(201) 780-2292



Editor:
Dr. Kidambi Raghunath
1 Wood Lake Drive
PISCATAWAY, NJ 08876
(201) 463-0876


....


WE ACKNOWLEDGE WITH THANKS THE EDITORS OF ANDHRA JYOTHI WEEKLY AND WISDOM MAGAZINES FOR ALLOWING US TO REPRINT MATERIAL FROM THEIR MAGAZINES.


—oOo—

## మా మాట:

గతనెలలో తెలుగు కళాసమితి మరియు North Jersey Music Lovers Association కలిసి శ్రీమతి కొండా హేమంతిని ఆధ్వర్యంలో జరిపిన త్యాగరాజ ఆరాధనోత్సవాలలో చాలామంది పాల్గొని ఎంతో విజయవంతం గావించారు. రమారమి అరవై మంది గాయకులు, వాద్యకారులు త్యాగరాజ కృతులను ఆలాపించి శ్రోతలను ముగ్ధులు గావించారు. ముఖ్యంగా, ఇండియా నుండి పర్యటనలో నున్న, మృదంగ విద్వాన్ శ్రీ ఎల్లా వేంకటేశ్వరరావు గారు పంచరత్న కీర్తనలకి మధురమైన మృదంగ నాదం జోడించి, ఆనాటి కార్యక్రమానికి వన్నె చేకూర్చారు. ఇంకా, Boston నుండి శ్రీ ఈశ్వర నరసింగరావు గారు, Miss. మైత్రేయి శర్మ గారు (గాత్రం), Washington నుండి శ్రీ వింజమూరి సుబాష్ (వైలిన్), Elizebeth నుండి శ్రీమతి (వైలిన్) తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించి శ్రోతల ప్రశంసలందుకొన్నారు. ముఖ్య నిర్వాహకురాలైన శ్రీమతి కమల డోగ్రా గారు కడు చాకచక్యంతో తమ కర్తవ్యాన్ని నిర్వర్తించారు. శ్రీ పోలేపల్లి శంకరరావు గారి తుది పలుకులతో ఆనాటి సంగీత విభావరి ముగిసింది.

గతనెలనుండి, ఈ పత్రికను, దేశం నలుమూలలలో నివసించే తెలుగు ప్రజానీకానికి Complementary basis మీద పంపిస్తున్నాము. మా ఈ పిలుపు నందుకొని, ఇతర రాష్ట్రాలనుండి కొంతమంది అప్పుడే Life members గా చేరారు. మరికొందరు పత్రికపై తమ అభిప్రాయాలని ప్రశంసలని అందచేసారు. వారందరికీ పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాము. అయితే, ఈ పత్రికాభివృద్ధికి మీ అండ, చేయూత ఎంతైనా అవసరం అని మరొక్క సారి మనవి చేసుకొంటున్నాము. పాఠకులు తెలుగు కళాసమితి సభ్యులుగా చేరి, 'తెలుగుజ్యోతి' పురోగమనానికి తోడ్పడగలరని ఆకాంక్షిస్తున్నాము. Application forms కై ఈ సంచిక లోని 3వ పేజీ చూడండి.

పటిష్ఠమైన ప్రజాస్వామ్య రాజ్యాంగానికి, ఆరోగ్యకరమైన ప్రతిపక్షం ముఖ్యాధారం. ఇండియాలో జరిగిన గత పార్లమెంటరీ ఎన్నికలలో తెలుగుదేశం 28 సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా లోక్‌సభలోకి అడుగుపెట్టిన విషయం పాఠకులకు సువిదితం. గురుతరమైన ఈ బాధ్యతని, తెలుగుదేశం ఏవిధంగా నిర్వర్తిస్తున్నదీ, వేచి చూడాలి. ఏది ఏమైనా, ఈ విజయాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ రామారావు గారు జాతీయ స్థాయిలో "భారతదేశం" పేరిట క్రొత్త పార్టీని నెలకొల్పే సన్నాహాలలో ఉన్నట్లుగా తెలుస్తోంది. అయితే, రాష్ట్రస్థాయిలో ఇదే పార్టీ, భాషాప్రధానంగా, వివిధ పేర్లతో వ్యవహరించబడుతుంది. ఉదా. తెలుగు దేశం, తమిళదేశం, కన్నడదేశం మొ., మరి "తెలుగు దేశం" పుంజుకొన్న వేగాన్ని "భారత దేశం" అందుకోగలదా అనే విషయం కాలానికి వదలి వేయవలసిన ప్రశ్నలలో ఒకటి!

తెలుగు వెలుగుల తోటలో బాటవై పులకించు
పూలబాలల జిలుగు రవిగా!

## BENEFITS TO MEMBERS OF TELUGU FINE ARTS SOCIETY

1. Receive our literary magazine "TELUGU JYOTI every month, which contains: stories, cartoons, 20 interesting questions and answers, literary articles, poems and sonnets, important news about our mother land, description of mythological characters and stories, articles and essays depicting our cultural heritage especially directed towards the youth, art drawings, announcements about important events and many more.
2. Chance to participate in cultural events arranged by the society.
3. Annual membership directory to know about your friends and develop new acquaintances.
4. Opportunity to improve your telugu diction and teach to your offspring.
5. A forum to express your views and ideas for your betterment and that of your kin.
6. A medium to herald your achievements and those of your family.
7. A place to develop your artistic talents
8. Free advertisemnts/ announcements of important events in your life.
9. A means to foster friendship among your brothern and make them feel at home and wanted.

PLEASE JOIN AND SEE AND FEEL FOR YOURSELF THE ADVANTAGES UNIQUE TO YOU.

# The Telugu Fine Arts Society, Inc.

(A Not for Profit Corporation)

తెలుగు కళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

## MEMBERSHIP APPLICATION FORM

19___( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ______________________________
LAST FIRST

SPOUSE: MR/MRS DR/MS ______________________________
LAST FIRST

CHILDREN/ DATE OF BIRTH ______________ ______________
______________ ______________
______________ ______________

ADDRESS: ______________________________
NO./STREET/APT.NO.
______________________________
CITY/STATE/ZIP CODE

PHONE: ______________________________

OCCUPATION: ______________ ______________
MEMBER'S SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE______________ SIGNATURE______________

MEMBERSHIP: ( ) LIFE $100 ( ) FAMILY $15/YR.
( ) SINGLE $10/YR. ( ) STUDENT $5/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS, c/o Dr. Muralikrishna Akkapeddi, 40 Whitewood Drive, Morrisplains, NJ 07950. Phone: (201) 267-7424

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

మన సంస్కృతీ రక్షణకు, భావితరములలో వ్యాపింప చేయుటకు, తెలుగు కళాసమితి పాటు పడుతున్నది!!!

(212) 565-6516

OPEN 7 DAYS

# ALI APPLIANCES, INC.

T.V.'S • MAJOR APPLIANCES ETC.
(110-220 VOLTS)
RETAIL • WHOLESALE • EXPORT
MAIL ORDER

MAIL ORDERS EXUCETED PROMPTLY

BIGGEST EXPORTER OF 220V APPLIANCES TO INDIA

35-62 73RD ST.
JACKSON HEIGHTS, NY 11372

## What is religion

----- HINDU TEMPLE SOCIETY

1. Aspects of Religion: Good qualities or virtues form one aspect of religion. To understand religion fully we must learn about the three aspects which constitute it. They are: (a) Belief in God or faith in a Divine Power, (b) Rituals or worship and prayer and (c) Ethics and morals or virtues. We shall examine them in some detail.

A).Belief in God: There is a Divine Power which controls the actions of the world. We call Him Parameshwar (God). Belief in God is an important part of religion. Who is God? what is His form and how could He be found is revealed to us by religion. God made this world. We were born in it. Faith in God is the first important part of religion.

B).Rituals and Ceremonies: We are able to understand God and discover Him through the medium of ceremonies. At these ceremonies we sing the praise of God. We worship Him.

Temples, prayer houses and other holy places are erected for the purpose of conducting ceremonies in them Ceremonies are performed according to rites and rules. We have rites for marriages, births, deaths, etc. Ceremonies have a great influence on the lives of people. With their help humanity is encouraged to walk on the straight and virtuous path. Rituals, worship and prayer make up the second important part of religion.

C).Ethics and Morals: To become goodman will have to realize the following virtues: Compassion, truthfulnes, non-violence, justice, forgiveness, contentment,tolerance, discipline, purity, and the like. Greed, envy, enmity, pride and other evil traits must be eschewed. The need for man to be honest and good is just as important as his belief in the worship of God. In his relationship with people it's important that he manifests his better qualities. Without them all his ceremonies, prayer and worship will be meaningless. Ethics and morals make up the third important part of religion.

These three aspects form the body of religion. We should know them and through them endeavour to become good. Only then will we raise ourselves from the lower plane to one of peace and happiness.

YOUTH FORUM

## TELUGU JYOTHI'S 20 QUESTIONS

K.V.Rao.

1. What is the name of the Englishman who did a lot of research in Telugu ?
2. Who was the first 'Man of the Year' of Time magazine ?
3. What is the value of the biggest lottery prize in the world so far ?
4. Which is the world's most circulated daily newspaper ?
5. Recently Velma was put to death legally. Who was the last woman prisoner legally executed before that, in USA and when ?
6. Amongst the US Presidents, who felt and expressed the opinion that no man or woman over the age of 70 years should be President ?
7. What is the best example of "Water Erosion" in the world ?
8. "Monster Pig" - Have you ever heard of it ? How big is it ?
9. Which animal normally has "high blood pressure" compared to animals of that size ?
10. Which are the lightest and heaviest birds to fly ?
11. Which is the heaviest bird,and the tallest bird ?
12. Walter Winchell narrated a long running popular TV series. What is the name of that ?
13. Can you name the T.V show (not the series) which was acclaimed as the 'most watched' by TV viewers, and when ?
14. What is "White Plague" ?
15. Which is the highest mountain peak of New York state ?
16. In the world of tennis, who is known as "Miss Poker Face" ?
17. What is the new name of British Honduras ?
18. Which is the largest county in USA ?
19. Which is the highest mountain peak of USA ?
20. Who pays for President Reagan's Christmus cards and gifts ?

answers on page no25

## PROBLEM OF THE MONTH

Which Saint (Rishi) will marry this damsel ?

Four Rishis (Saints) were taking rest after walking miles together. In their relaxed mood, one of them, cut a stone and carved out a beautiful damsel in stone. Then the second saint quickley covered the naked stone beauty with clothes, while the third one quickly decorated her with ornaments. The fourth one, overwhelmed by the sheer beauty of the damsel in stone, used his mighty power of penance and got 'life' to the statue.

So, a beautiful damsel, well dressed and clad with beautiful ornaments, stood before them in flesh and blood ! Then the problem started. Each one of the Saints wanted to marry her, claiming what he did to bring the damsel into the world, etc - and then started to fight. Finally they approached a very learned man for judgement.

If you are the judge, which one of the Saints, you think, deserves the damsel as his bride, based on Hindu philosophy and justice?

(Answer in next month's issue !)

---

DO YOU KNOW that
India has recently launched a very large system of canal irrigation system, more bigger than the Nagarjunasagar canal system ? This is in Rajasthan with the hope of converting the desert areas into useful fertile areas. The Rajasthan Canal system will dig up enough earth to construct a pyramid as high as Mt Everest. Estimated cost 360 crores of rupees!

**NOW IS THE TIME TO DO YOUR 1984 INCOME TAX PLANNING**

Planning early in the year is the key to sensible tax planning. We emphasize on economics and quality in selecting our investments. Many programs with tax benefits and capital appreciation potential are currently available with us.* We will be glad to assist you in selecting a program that suits your tax planning needs and investment preferences. For a no obligation consultation,

Call Collect:

**Ram Kolluri**

**Certified Financial Planner**

(609) 799-6303

54 Princeton-Hightstown Road

Princeton Junction, NJ 08550

*Offering by prospectus only

Securities transactions through Decker & Co., Princeton Jct., N.J.

A registered Broker/Dealer Member NASD Member SIPC

# ఫిలడెల్ఫియా లో జరిగిన ఆరవ విశ్వ సంస్కృత సమ్మేళనము – ఒక ప్రతినిధి పరిశీలన -

– పండిత శ్రీ ఓ. పరీక్షిత్ శర్మ, Language Officer, PUNE, INDIA.

ప్రపంచములో గల సంస్కృత భాషా విద్వాంసులంతా సంస్కృత భాషలో గల అమూల్య జ్ఞాన విజ్ఞాన నిధులను తమ పరిశోధన ద్వారా ప్రకటితం చేసి ఆ భాషపై ప్రజానీకమునకు ఎక్కువ అభిమానం, మక్కువ కలిగింపజేయటానికి చాలా కాలంగా ఎన్నో ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. వారు వివిధ విషయాలలో వారికి గల ప్రతిభా వ్యుత్పత్తులను పేర్కొంటూ అనేక విమర్శనాత్మక గ్రంథాలు, వ్యాసాలు మొదలయినవి వ్రాసి వాటిని సంస్కృత ప్రజానీకానికి, అభిమానులకు అందించారు. కానీ, యీ ప్రయత్నం వల్ల అన్యోన్య భావ ప్రకటనకు, విషయ విమర్శలకు స్థానం ప్రత్యక్షంగా ఉండదని గ్రహించి సమ్ముఖంలో సమ్మేళనాలలో పరస్పరం అభిప్రాయ ప్రకటనల ద్వారా కొన్ని విషయాలను విపులీకరించి విశదంగా చెప్పుకొనవచ్చు, మరియు తెలుసుకొనవచ్చు నను భావంతో విశ్వ సంస్కృత సమ్మేళనములను ప్రారంభించారు. తత్ఫలితంగా అలాంటి సమ్మేళనములను విశ్వంలో గల విశ్వవిద్యాలయాల సహకారంతో 1966 నుండి ప్రతి మూడేండ్లకు ఒకసారిగా ఎన్నుకోబడిన విశ్వసంస్కృత సమ్మేళన కార్యవర్గ సభ్యుల యొక్క మరియు దాని అధ్యక్షుని యొక్క నిర్ణయాలపై ఒక నిర్ణీత దేశంలో జరుగుతూవస్తున్నాయి. ఇంతవరకు వీటిని 1) ఢిల్లీ, 2) జర్మనీ, 3) పారిస్, 4) జపాన్, 5) కాశీ, 6) ఫిలడెల్ఫియాలలో జరిగాయి.

ఈ సమ్మేళనములకు విశ్వం నలుమూలల నుండి అనేకమంది ప్రతినిధులు వాళ్ళ స్వయంఖర్చుపైన, కొంతమంది ప్రభుత్వం చేసిన ఆర్థిక సహాయంపైన వచ్చి వారు వ్రాసిన శాస్త్రీయ విషయ విమర్శలపై కొన్ని నిబంధనలను, వ్యాసాలను చదువుతారు. ఆ వ్రాసిన వాటిమీద తర్జన భర్జనలు జరుగుతాయి. ఆ చదువబడిన వాటిలో ఉత్తమంగా ఆమోదించబడిన కొన్ని నిబంధనలు ముద్రించబడుతాయి. అన్ని విమర్శనాత్మక వ్యాసాలు, వాగ్వివాదాలు, వాదోపవాదాలు, ప్రశ్నోత్తరాలు అన్నీ సంస్కృతంలోనే జరుగుతాయి. సాధారణంగా భారతదేశంలో జరిగిన వాటికి ప్రతినిధులు 2,000 పైగా ఉంటారు. ఇతర ప్రదేశాలలో 300-400 కన్నా ఎక్కువ వుండరు. అందులో భారత ప్రతినిధులు 100-150 మంది.

ఇటీవల ఫిలడెల్ఫియాలో అక్టోబరు 13, 1984న జరిగిన ఆరవ విశ్వసంస్కృత సమ్మేళనమునకు ఇండియానుండి 100 పైగా ప్రతినిధులు వచ్చారు. వీరు ప్రతినిధులుగా రావటానికి ప్రాతినిధ్యరుసుము చెల్లించి, తాము వ్రాసిన వ్యాసాలను పంపుతారు. కార్యవర్గ సభ్యులు నచ్చిన వాటిని ఆమోదిస్తారు. నచ్చని వాటిని తిరిగి పంపుతారు. కానీ వాళ్ళు ప్రతినిధులుగా పాల్గొనవచ్చు. ప్రతినిధుల వ్యాసాలు 1. వేదములు, 2. ఉపనిషత్తులు, 3. పురాణములు, 4. కావ్యములు, 5. ధర్మశాస్త్రములు, 6. షడంగములు, 7. షట్శాస్త్రములు, 8. నాట్యము, 9. ఆయుర్వేదము, 10. ఖగోళ శాస్త్రము, 15. గణితము, 12. బౌద్ధ వాఙ్మయము, 13. జైన వాఙ్మయము, 14. ప్రాకృతము, 15. పాళీ భాష, 16. భాషా శాస్త్రము, 17. మంత్ర శాస్త్రము, 18. కామ శాస్త్రము, 19. శైవము ఇత్యాదులకు సంబంధించినవిగా వుంటాయి. ఇటీవల కొంతమంది కంప్యూటర్లు, సంస్కృత వ్యాకరణ, మరియు ప్రాచీన, అర్వాచీన విజ్ఞానపు సంబంధ బాంధవ్యాలను గూర్చి వ్రాసారు. ఈ నిబంధనలను కార్యవర్గ సభ్యులు వర్గీకరణము చేసి, ఒక్కొక్క వర్గానికి ఒకొక్క తజ్జ్ఞుని అధ్యక్షునిగా పేర్కొని ఉదయం 8-12 వరకు పూర్వ సత్రమని, మధ్యాహ్నం 1-5 వరకు అపర సత్రమని పేరుపెట్టి, ఆయా విభాగములలో ఈ నిబంధనా వాచనాన్ని ఒక సప్తాహం జరుపుతారు. ఈ విధంగా విశ్వ సంస్కృత సమ్మేళనం ఒక వారం రోజులు మంచి ఉల్లాసంతోను, కవితా గోష్ఠులతోనూ, ఆనందంగా, వాతావరణం సంస్కృత విషయమయంగానూ జరుగుతుంది. అమెరికాలో జరిగిన ఆరవ సమ్మేళనం అనుకున్నంత బాగా జరగలేదని అనుభవజ్ఞుల కథనం. పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం చేసిన సౌకర్య సన్నాహాలు ఏమీ బాగా లేవని, భారతీయులను చాలా చులకనగా చూసారని, గుసగుసలు, గుసరుసలూ సాగాయి. ఈ విషయాన్ని ఇంకా పెంచదలచుకోలేదు.

ఈ సమ్మేళనము జరిగిన చివరి రోజున 7వ సమ్మేళనం అక్టోబరులో, 1987న జరుగుతుందని నిర్ణయించారు. అందులో అధిక ప్రతినిధులు పాల్గొనే అవకాశం లభిస్తుందని, ఆ సౌకర్యాలలో బాగా జరుగుతుందని ఆశించడంలో తప్పులేదుగా! చూద్దాం ఏమవుతుందో?

---

*Our Contributor: is the Language Officer at the Divisional office of Directorate of Languages Pune, Maharashtra. He participated as a Maharashtra delegate at the Sixth World Sanskrit Conference, Philadelphia, October 1984*


*"You Only Need Experience, Established and Reliable Travel Service When You Fly, Why Not Try Us."*

FOR ALL YOUR DOMESTIC & INTERNATIONAL TRAVEL NEEDS PLEASE CALL

**RAMESH SAKARIA**

**FUTURES TRAVELS INC.**

IATA (ATC)

Complete Travel Service
260 5th Ave., Suite 1206, NYC, NY 10001
**Office (212) 532-2180 • Res. (212) 343-1379 eve.**
Remember to Call Futures for Your Trip to Florida this Summer for Motel Accomodation

## అఖిల భారతీయ సంస్కృత సమ్మేళనము - శ్రీ ఓ. పరీక్షిత్ శర్మ - POONA, INDIA.

ఇంతకు ముందు వ్రాసినట్లు ప్రతి సంవత్సరము భారత దేశములో అఖిలభారత సంస్కృత సమ్మేళనము అక్టోబరు, డిసెంబరు నెలలలో ఒక పెద్ద నగరములో జరుపబడుతుంది. నిబంధనలు, వ్యాసాలు ఆంగ్లములోనూ, కవితాగోష్ఠులు, పండిత పరిషత్తులు సంస్కృతంలోనే జరుగుతాయి. ప్రత్యేకించి శాస్త్రార్థాలు పూర్వ ప్రతి పక్షాలు సంస్కృతంలోనే బాహాటంగా రసాత్మకంగా జరుగుతవి. ఈ సంవత్సరం అహమ్మదాబాదులో 28-30-12-84 జరిగినవి. రాష్ట్రీయ సమ్మేళనాలు రెండేళ్ళకొక సారి రాష్ట్రంలో జరుగుతాయి.

సంస్కృతభాష పై గల ప్రేమ, ఆదరాభిమానాలలో యావిధంగా ఆధునిక విచిత్ర యాంత్రిక జీవనంలో, విభిన్న వాతావరణంలో సంస్కృత భాషా ప్రచారానికి, దాని అస్తిత్వానికి ఎందరో మహానుభావులు నిస్వార్థంగా నడుము కట్టి దివారాత్రాలు కృషి చేస్తున్నారు. ఫిలడెల్ఫియా సమ్మేళనమునకు తెలుగు వాడినై, మహారాష్ట్ర ప్రతినిధిగా విచ్చేసిన నేను ఈ దేశములో మూడు నెలలపాటు పలు ప్రదేశాలు చూసిన నేను, ఇక్కడి భారతీయుల కుటుంబాలలో సహవాసం చేసిన తరువాత కొన్ని భావాలు చిల్లులు పల్లవులుగా నా అంతరంగములో పరుగెత్తసాగాయి.

అమెరికాలో కేవలం ఆర్థిక స్తోమతను మినహాయిస్తే భారతీయుల స్థానం, జీవన విధానం ఎట్టిదని ప్రశ్న వేసుకుంటే అసంతృప్తి, నిర్వేదం, భారతీయ సంస్కృతికి దూరం, అసాంఘిక జీవన మాపనం, అసహజ జీవనం మరియు అమెరికాలో పుట్టిన భారతీయుల అయోమయ పరిస్థితి కనిపించింది. ఇక్కడి కొంతమంది భారతీయులు భావనా చైతన్యం లేక వాతావరణానికి దాసోహం అని జీవితం గడుపుతున్నారు. కొంతమంది అనేక భావాలలో డోలాయమాన మనస్కులై, మరి కొంతమంది ధనమూలమిదం జగత్ అని స్థిరపడి జీవనం గడుపుతున్నారు.

కానీ వీటన్నిటికీ పరిష్కారమార్గంగా ఒకవిధమైన సాంత్వనంగా ఆత్మతృప్తిగా నాలో ఒక ఆలోచన కలిగింది. అదేమిటంటే, ప్రతి భారతీయునకు ఆధునిక పరిస్థితులను బట్టి ఆంగ్ల, సంస్కృతములలో జ్ఞానాలోచనలనే చెప్పాలి. ఆంగ్లముతో బాటు భారతీయులు తమ పిల్లలకు సంస్కృతి సంస్కారములనిచ్చే సంస్కృత భాషను కూడా నేర్పాలి. ఇది విశ్వభాష కాదగినది. అందరూ పట్టుపడితే అనేక విశ్వవిద్యాలయములలో ఇది ద్వితీయ భాషగా రూపొందే అవకాశం ఉన్నది. ఎన్ని ప్రాంతీయ భాషలు నేర్చినా అవి వ్యవహారానికేగాని, ఆత్మతృప్తికి కాదు అని లాటిన్, గ్రీక్, ఫ్రెంచ్, ఇటాలియన్, ఇంగ్లీషు, సంస్కృతములలో మహాపండితుడైన అరవింద ఘోష్ అన్నారు. ఆధునిక ప్రపంచభాష అయిన ఇంగ్లీషుతో బాటు భారతీయ సంస్కృతికి చిహ్నమై అనంత తత్త్వజ్ఞానం, అనేక విషయాలకు, అనేక సౌందర్యభావాలకు నిలయమైన సంస్కృత భాషా జ్ఞానం మానవునకు పూర్ణప్రజ్ఞత్వాన్ని, మనశ్శాంతి ప్రసాదిస్తుంది. ఇట్టి దివ్యభావనతో వ్యక్తిగతంగానైనా సంస్కృత భాషను ప్రవేశపెట్టడానికి భారతీయులు ఇక్కడి విశ్వవిద్యాలయాల అధ్యక్షులను కలుసుకుని ప్రయత్నం చేయాలని ఈ ఆరవ విశ్వసంస్కృత సమ్మేళన సంక్షిప్త వ్యాసం ద్వారా తెలియజేస్తున్నాను. "జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ".


WITH THE BEST COMPLIMENTS FROM

**FLUSHING CARPET CENTER**

36-51 MAIN STREET, FLUSHING, N.Y.

Monday-Friday 9:30 A.M.-9:00 P.M.
Saturday 9:30 A.M.-6:00 P.M., Sunday 11 A.M.-5:00 P.M.

353-5000

FROM STORE TO FLOOR IN JUST ONE DAY

**On Sale**


OVER 50,000 SQ. YDS. IN STOCK

INCLUDING 1984 STYLES AND COLORS SUCH AS • Bigelow • Downs • Cabin Craft • Lees • Mohawk • Masland • Etc.

SPECIAL SALE ITEMS EVERY WEEK

10% REDUCTION WHEN YOU BRING THIS AD

CALL: Mr. ALI REZWANI



"పులిజూదం" ప్రారంభోత్సవములో (L→R) ఉషః శ్రీ. P. ప్రభాకరరెడ్డి, జయసుధ, సుమలత, పృథ్వీధరరావు, కృష్ణ, P. చంద్రశేఖరరెడ్డి, నూతన్‌ప్రసాద్, K. విజయ.



నటి రాధిక

# "కొత్త పెళ్ళికూతురు" త్వరలో విడుదల!

సినిమా జ్యోతి

## శ్రీ పల్లవీ ఫిలింస్ "పుత్తడి బొమ్మ"

గతంలో "యమగోల", "నాదేశం" వంటి సంచలనాత్మక చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత ఎస్. వెంకటరత్నం శ్రీ పల్లవీ ఫిలింస్ పతాకంపై నిర్మిస్తున్న తాజా చిత్రం "పుత్తడి బొమ్మ". జంధ్యాల-నరేష్ కాంబినేషన్‌లో "నాలుగు స్తంభాలాట", "రెండుజెళ్ళ సీత", "శ్రీవారికి ప్రేమలేఖ" సూపర్ హిట్ అయ్యాయి. ఈ కాంబినేషన్‌తో వెలువడుతున్న తాజాచిత్రం "పుత్తడి బొమ్మ".

చిరుగాలిగా చిత్రప్రవేశం చేసి నేడు ప్రభంజనంగా మారి, విజయానికి 'పిన్‌కోడ్'గా నిలిచిన విజేత, "శ్రీవారికి ప్రేమలేఖ" వ్రాపి "ఆనంద భైరవి" ఆలాపించిన విఖ్యాత దర్శకుడు జగమెరిగిన జంధ్యాల ఈ వినూత్న సృష్టికి స్రష్ట.

"పుత్తడిబొమ్మ" షూటింగ్ కార్యక్రమం జులై 1 నుంచి 22 వరకూ రాజమండ్రి, పురుషోత్తపట్నం రేవు, ర్యాలి, తొర్రేడువంటి తూర్పు గోదావరి జిల్లాలోని సుందర ప్రదేశాలలో జరిగింది.

ఇది చిత్రసీమ వరవడిలో ప్రవహించే చిత్ర కథాంశాలకు భిన్నమైనది. సహృదయాలను స్పందింపచేసే కథ విధానమే ఈ చిత్రానికి అమూల్యాభరణం.

కులమతాలనూ, అంతస్తుల ఆడంబరాలనూ అధిగమించి మంచిని నెలకొల్పేదే మానవత్వం. లిపి, భాష లేని ఆ హృదయ కావ్యం స్వచ్ఛమైన సమాజాన్ని నెలకొల్పుతుంది. ఇదే ఈ చిత్ర కథాంశం.

ప్రకృతి పలకరించే ప్రతిచోటునూ పులకరింప చేసేవిధంగా చిత్రీకరణ జరుపబడిన చిత్రం "పుత్తడిబొమ్మ."

అయిదు పాటలుగల "పుత్తడి బొమ్మ"లో మధుర మనోజ్ఞమైన పాటలు వ్రాసినది ఇంద్రకంటి శ్రీ కాంతశర్మ, నెల్లుట్ల, సంగీతం: చక్రవర్తి, ఛాయాగ్రహణం: ఓ. ప్రభాకర్, ఎడిటింగ్: గౌతమ్‌రాజ్.

ఈ చిత్ర తారాగణం: పుత్తడి బొమ్మగా పూర్ణిమ, కథానాయకుడు నరేష్, ముచ్చెర్ల అరుణ, సోమయాజులు, సుత్తిజంట జిత్ మోహన్ మిత్ర, అత్తిలి లక్ష్మి, జానకి, ధమ్, సత్తిబాబు, మాస్టర్ అలీ, ఝాన్సీ ఆ యా పాత్రలలో జీవించారు.

ఈనాటి సినీ కథాకథనంలో సంచలనాత్మకమైనటువంటి మార్పును తెచ్చే "పుత్తడి బొమ్మ" శాయికృష్ణ ద్వారా త్వరలో విడుదలకానున్నది.

---

ఝాన్సీ పిక్చర్స్ పతాకంపై యువ నిర్మాత శేషుబాబు కె యస్. రామిరెడ్డి దర్శకత్వంలో చంద్రమోహన్, విజయశాంతి నాయకా నాయికలుగా నిర్మిస్తున్న 'కొత్త పెళ్ళికూతురు' చిత్రం రీ-రికార్డింగ్ కార్యక్రమాలు నవంబరు 21 నుంచి ప్రారంభం అయ్యాయి. నవంబర్ నెలాఖరుకు ఫస్ట్‌కాపీసిద్ధం అవుతుందని, డిసెంబర్‌లో విడుదల చేయాలని నిర్ణయించుకున్నామని నిర్మాత శేషుబాబు 'జ్యోతిచిత్ర'కు తెలియచేశారు. చంద్రమోహన్, విజయశాంతి, రాజేంద్రప్రసాద్, వనితశ్రీ, అన్నపూర్ణ, గొల్లపూడి, రమాప్రభ, అనూరాధ, రావి కొండలరావు ముఖ్య పాత్రలు ధరించిన ఈ చిత్రానికి మాటలు: మధు, సంగీతం: కె. వి. మహదేవన్, కళ: భాస్కరరాజు, ఎడిటింగ్: ఎం. ఎస్. మణి, కెమెరా: బి. ఏ. బేగ్, కో-డైరెక్టర్: కె యస్. నారాయణరాజు, స్క్రీన్‌ప్లే- దర్శకత్వం: కె యస్.రామిరెడ్డి, నిర్మాత: శేషుబాబు.

---

దర్శకరత్న మరో శిష్యుడు సత్యానాయుడు దర్శకుడయ్యాడు ఎన్నో చిత్రాలకు దాసరి వద్ద శిష్యరికం చేసిన సత్యానాయుడు "పోలీసు పాపన్న" కన్నడచిత్రానికి నిర్మాత-కథానాయకుడు ద్వారకేష్‌ను తన పనితనంతో మెప్పించాడు. వెంటనే ద్వారకేష్ తన కన్నడ చిత్రం "మదువేమాడు తమాషనోడు"కు దర్శకత్వపు బాధ్యతలను అప్పగించారు. విష్ణువర్ధన్, ఆరతి, ద్వారకేష్ నటిస్తున్న ఈ చిత్రం రికార్డు టైములో పూర్తి చేశాడు సత్యానాయుడు.

త్వరలో హరిప్రసాద్, సుధాకర్‌లు నిర్మించే రెండవ చిత్రానికి దర్శకత్వపుబాధ్యతలు కూడా నాయుడుకు అప్పగించారు

తన పురోభివృద్ధికి దోహదంచేసిన దాసరికి, ద్వారకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశాడు సత్యానాయుడు.

# K A M A L A   E N T E R P R I S E S

(Indian Groceries, Video Rentals & Jewelry)

251 FRENCH STREET (Near CHICKS INN) Rt. 27

**NEW BRUNSWICK, NJ 08901**

* One Stop Shopping For All Your Daily Grocery Needs
* One Dollar Charge Per Day For Any Movie
* One Of A Kind Jewelry To Satisfy Your Taste


**YOUR SATISFACTION IS OUR PRIME CONCERN**

* Fresh Vegetables
* Opening Day Sale of Jewelry & Groceries
* Latest Video Movies In Hindi And All The South Indian Languages
* Telugu & Hindi Records  And Telugu Books For Rental
* Red Carpet Service
* Well Known PRIYA Pickles
* Quality Jewelry
* Indian Sweets & Munchies

$$$$$$$$$$$$$$$$$$$
**COMPETITIVE PRICES**
$$$$$$$$$$$$$$$$$$$

*****************
**COURTEOUS SERVICE**
*****************

++++++++++++++++
**QUALITY SUPPLIES**
++++++++++++++++




Close to Middlesex and St. Peter's Hospitals, New Brunswick Rail Road Station North Brunswick, Somerset.

####################
**HOURS OF OPERATION**

**Mon - Fri. 11am- 8pm**
**Sat,Sun &**
**Holidays 11am - 8pm**
####################

**OPENING DAY SALE**

######################
**FOR FURTHER INFORMATION**

**CALL: MR. Y.S. MURTHY**

**(201) 246-8262**
######################

## ఇంగ్లీష్ అత్తగారు

అల్లుడుగారు పండగకొస్తే పాపం కనీసం అద్దంలో ముఖం చూసుకోడానికి కూడా తీరిక దొరకని "తెలుగు అత్తగార్ల"కో "ఇంగ్లీష్అత్తగారి" కథ —

ఆ రోజే షర్లీ కూతురు ట్రేసీ తను పెళ్ళి చేసుకోబోయే బాయ్ ఫ్రెండ్ స్టీవ్‌ను ఇంటికి తీసుకొచ్చి తన తల్లిదండ్రులకు పరిచయం చేస్తానన్నరోజు. రాత్రి సప్పర్‌కి పిలిచా రతడిని.

ఆ రోజంతా ఉదయం నుండీ ఒకటే హడావుడి పడిపోతూంది షర్లీ. ఇల్లంతా క్లీన్ చేసి, నీట్‌గా సర్ది, వాజ్‌లోకి ఫ్రెష్ పూలు పెడదామని గార్డెన్‌లోకి వెళ్తే చెట్ల నిండుగా పూసిన పూలుకోయాలనిపించలేదు. వెంటనే భర్త ఆఫీసుకు ఫోన్ చేసి త్వరగా రమ్మని, వస్తూ దారిలో తాజా పూలు కొనుక్కు రమ్మని పురమాయించి ఆ రోజు కోసం తనేం డ్రెస్ వేసుకోవాలా అని వార్డ్‌రోబ్ అంతా వెతికి చివరికి డీప్ పింక్ డ్రెస్ తనకు సూటవుతుందా? అనుకుంటూ నిలువుటద్దంలో చూసుకుంటున్న షర్లీకి చటుక్కున- నిన్నటున్నించీ కొనాలనుకుని టైమ్‌లేక ఈ రోజైనా తీరిక చేసుకుని కొనాలనుకున్న అతి ముఖ్యమైన వస్తువు- గుర్తొచ్చి టైమ్ చూసుకుంది— నాలుగవుతూంది. షాపులు మూసెయ్యడానికింకో గంట టైముంది.

షాపింగ్ ముగించుకుని వచ్చి అన్నీ సరిగా వున్నాయాని చూసుకుని, తన అలంకరణ ముగించుకుని చివరిసారిగా ఫైనల్ టచెస్ కోసం అద్దంలో చూసుకుంది. పింక్ కలర్ డ్రెస్‌లో తనకు తనే అందంగా అనిపించింది. నీలిరంగు కళ్ళు బంగారు రంగు ఉంగరాల జుట్టుతో పోటీపడ్తున్నాయి అందంలో.

అప్పుడే ఆఫీసునుండి వచ్చిన ఆమె భర్త ఆమెను అప్పుడే క్రొత్తగా చూస్తున్నట్లుగా నిలబడిపోయాడు అతడిఆశ్చర్యం గమనించి అడిగిందామె "హౌ డు ఐ లుక్" అంటూ. "మార్వలెస్. మోస్ట్‌బ్యూటిఫుల్" అన్నాడతను ఆశ్చర్యంలోంచి తేరుకుని.

ట్రేసీ తన బాయ్‌ఫ్రెండ్ స్టీవ్‌ను పరిచయం చేయగానే కాబోయే అల్లుడు గారికి షేక్‌హాండ్ ఇస్తూ. "నైస్ టు మీట్ యు" అంది షర్లీ. స్టీవ్ మాత్రం షర్లీనే మెచ్చుకోలుగా చూస్తూ ట్రేసీతో అన్నాడు. "యువర్ మమ్ ఈజ్ యంగ్ అండ్ బ్యూటిఫుల్" అని.

స్టీవ్‌తో పరిచయం. సప్పర్ ఆనందంగా ముగిశాయి. షర్లీ వంట ఎంతగానో మెచ్చుకున్నాడు స్టీవ్. ఆమె అందాన్నికూడాచాలా సార్లు పొగిడాడతను. ముఖ్యంగా ఆమె తలకట్టు. జుట్టు రంగు. స్టైయిల్ చాలా బాగున్నాయన్నాడు ఇంకో పదేళ్ళు ముందు పుట్టి ఉంటే షర్లీనే పెళ్ళిచేసుకునే వాడినని ట్రేసీతో జోక్ కూడా చేశాడతను. చివరిగా వీడ్కోలు తీసుకుంటూ అంత అందమైన అత్తగారికోసమైనా తను ట్రేసీనే పెళ్ళి చేసుకుంటానని చెప్పాడు.

ట్రేసీ కూడా వెళ్ళిందతడితో సినిమాకని. వాళ్ళు వెళ్ళగానే ప్రొద్దుట్నించీ పనితో అలిసిపోయి ఉందేమో షర్లీ తన అలంకరణ అంతా తీసేసి నైటీ వేసుకుని కాస్త రిలాక్సవుతూ టి. వి. ముందు కూర్చుంది.

అంతలోనే సడన్‌గా తలుపు తీసుకుని ట్రేసీ. వెనకాల స్టీవ్‌కూడా వచ్చారు ఏదో మర్చిపోయామంటూ

"హలో ఐ కేమ్ టు సీ యు ఆగేన్" అంటున్న స్టీవ్ మాటలు మధ్యలోనే ఆగిపోయాయి ట్రేసీ వేసిన లైట్ వెల్తురులో షర్లీని చూసేసరికి. అందమైన బంగారు రంగు ఉంగరాల జుట్టు స్థానంలో సగం నెరిసిన పల్చటిజుట్టు. నోటమాట రానంత ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవిచేసి నిల్చున్న స్టీవ్‌ను చూసి తను విగ్గు అప్పుడే తీసేసిన విషయం గుర్తొచ్చి సిగ్గుతో కందిపోయింది షర్లీ ముఖం.

తన మధ్యాహ్నం పెళ్ళి కొనుక్కున్న విగ్గు గురించి ఇప్పటికీ ఆమె భర్తా, అల్లుడూ జోక్ చేస్తుంటారట.

—మాచర్ల హేమ

## 1984 రక్తాక్షి ఉగాది సస్పెన్స్ కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

దోషి

"చలపతీ! నీకోసం ఎవరో వచ్చారు రిసెప్షన్‌లో వెయిట్ చేస్తున్నారు"—అన్న వార్తవచ్చింది. వ్రాస్తున్న ఫైలు పక్కకు నెట్టి, చలపతి ఎదురుగా వున్న గోడ గడియారం వంక చూశాడు. సమయం పన్నెండు గంటలు అయింది.

ఆఫీసు పీక్ అవర్స్‌లో వుంది. ఈ సమయంలో తన కోసం ఎవరో ఒకరు రావటం మామూలే. తమకు కావలసిన పనులు, రాజమార్గం వదిలిపెట్టి దొడ్డిదారి గుండా చేయించుకోవటానికి రోజూ అనేకమంది వస్తుంటారు.

అలాంటివారు తిన్నగా సీటుకి రావటమే కానీ రిసెప్షనులో కూర్చుని తన కోసం కబురు పెట్టటం ఇంత వరకూ జరగలేదు.

లిఫ్ట్‌లో కిందికి దిగి వెళ్ళేసరికి. రిసెప్షన్ కవుంటరు ముందున్న సోఫాలోఓవ్యక్తి కూర్చుని వున్నాడు మనిషికిదాదాపు అరవై ఏళ్ళుంటాయి. జుట్టంతా తెల్లగావుంది ముఖంలో గాంధీగారి పోలికలున్నాయి. చేతిలో కర్రకిబదులు ఓ గుడ్డసంచివుంది.

"మిస్టర్ చలపతీ! వీరు మీకోసం వెయిట్ చేస్తున్నారు" అంటూ క్లుప్తంగా పరిచయాలుచేసింది టెలిఫోన్ కాల్స్‌తోబిజీగా వున్న రిసెప్షన్ గర్ల్.

చలపతి ఒకప్పుడు ఆమెను పెళ్ళి చేసుకోవాలనుకున్నాడు. ఆ విషయంలో తానో నిర్ణయం తీసుకునేలోగా ఆమె చేయిజారి మరొకరి స్వంతం అయిపోయింది. అప్పటి నుంచి ఆమె మీద చలపతికి మరింత మోజు పెరిగిపోయింది. తనది కాని వస్తువు మీద మోజు పెంచుకోవటం చలపతి కున్న హాబీలలో ఒకటి.

"నమస్కారం మీతో పని వుండి వచ్చాను. అలా వెళ్ళి మాట్లాడుకుందాం రండి" అంటూ ఆ పెద్ద మనిషి లేచి బయటకు దారితీశాడు.

వచ్చిన ప్రతివాడూ వయసుతో నిమిత్తం లేకుండా తనకి నమస్కారం చేయటం. మాట్లాడుకుందాంరండి అంటూ దగ్గరలో వున్న హోటలుకు దారితీయటం మామూలు. అన్నిరకాల సంప్రదింపులు ఇచ్చి పుచ్చుకోవటాలు జరిగేది అక్కడే. కనుక చలపతి మారు మాట్లాడకుండా ఆయనని అనుసరించాడు.

కాఫీలు వచ్చాయి

"నా పేరు రామనాథం. నాకో కూతురు వుంది. పేరు వసంత"అన్నాడు ఆయన ఒకకప్పు చలపతి ముందుకి జరుపుతూ.

ఆఫీసులో తన సీటు పెన్షను కాగితాలకు సంబంధించింది. కాబట్టి తనకి రావలసిన పెన్షను డబ్బుల కోసం వచ్చి వుండాలనుకున్న చలపతి —

ఆయన నాకో కూతురు వుంది అనగానే సందేహంలో పడిపోయాడు.

"నేను ముసలివాడినైపోయాను. బ్రతికినంత కాలం ఇక బ్రతకబోను. నేను పోయేలోగా మా అమ్మాయి పెళ్ళి కళ్ళ చూడాలని తాపత్రయపడుతున్నాను. అదే నా ఆఖరు సంతానం." అన్నాడు రామనాథం మళ్ళీ.

చలపతికి వళ్ళు మండిపోయింది.

ఈ ముసలాయన కూతురు పెళ్ళికి చందా అడిగి తనకే టోపీ వేసేలా వున్నాడనుకున్నాడు.

"వచ్చే ఆదివారం మంచిరోజు. మీరు వీలు చేసుకుని వచ్చి మా అమ్మాయిని చూడాలని నా కోరిక. అమ్మాయి మీకు నచ్చితే మిగిలిన విషయాలు తరువాత మాట్లాడుకుందాం" అన్నాడు రామనాథం కాఫీ కప్పు ముగిస్తూ.

చలపతి అయోమయంలో పడిపోయాడు.

సరిగ్గా పదిరోజుల క్రిందటే తను అగ్నిసాక్షిగా విమలను పెళ్ళాడి మలక్‌పేటలో కొత్తకాపురం పెట్టాడు అలాంటి తనను పెళ్ళిచూపులకి రమ్మంటున్నాడంటే తన పెళ్ళి జరిగిన విషయం రామనాధంగారికి తెలిసి వుండదు అనుకున్నాడు చలపతి.

"అసలు నా గురించి ఆచూకీ ఇచ్చింది ఎవరు" అన్నాడు చలపతి.

"సంగం టాకీసు వెనక వుండే సంగమేశ్వరరావు గారు మీగురించి చెప్పారు. నెలరోజులనుంచీ మీ వద్దకు రావాలనుకుంటూనే వున్నాను. కానీ అనారోగ్యం వల్ల రాలేకపోయాను" అన్నాడు.

అసలు ఈ సంగమేశ్వరరావు ఎవరో తనకి తెలియదు అనుకున్నాడు చలపతి.

"ఇప్పటివరకుచాలాసంబంధాలుచూశాను హైదరాబాద్‌లో ఉద్యోగం చేసుకునే అబ్బాయికి ఇచ్చి చేస్తే. అమ్మాయి కళ్ళ ముందు వుంటుందన్న ఆశతో ఊళ్ళో సంబంధాలుచూస్తున్నాను" అన్నాడు ఆయన.

చలపతి తన పెళ్ళికి ముందు కనీసం పాతిక పెళ్ళి చూపులైనా చూశాడు. తనకి ఒక్కటీ నచ్చేది కాదు. నచ్చకపోవటం అనేది అమ్మాయి అంద చందాల విషయంలోనే కానీ కట్నం డబ్బు దృష్ట్యా కాదు.

తన కాబోయే భార్య అందచందాలలో ఎలా వుండాలో ఒక ఊహా చిత్రాన్ని తన మనసులో వుంచుకున్నాడు. శరీరంలో ఎక్కడలావు ఎక్కడ సన్నం ఉండాలోకూడా ఖచ్చితమైన అభిప్రాయం ఏర్పరచుకున్నాడు

అలాంటి ఊహా సుందరికోసం. ఈ సంబంధం కాదని ఆ సంబంధం. విజయవాడ కాదని విశాఖపట్నం. తాడేపల్లి గూడెం నుంచి తాళ్ళచెరువు వరకు అనేక సంబంధాలు చూశాడు.

చూసినకొద్దీ ఇంకా చూడాలనిపించేది.

ఒక్కో అమ్మాయి బాగుందనిపించినా. ఇంకా అందమైన అమ్మాయి దొరుకుతుందేమోనన్న ఆశతో కాదనేవాడు. ఆ తరువాత వచ్చే సంబంధాలు మొదటివాటికంటే తక్కువగా వుండేవి. అప్పటికి మొదటి సంబంధం కూడా చేజారిపోయేది

ఇలా చలపతి ఒకటి తరువాత ఒకటిగా అనేక సంబంధాలు చూశాడు. ఆఖరికి బలవంతాన మనసుకి నచ్చచెప్పుకుని విమలను పెళ్ళిచేసుకున్నాడు.

అయితే చలపతికి పెళ్ళి అయినా పెళ్ళిచూపుల మీద మోజు చావలేదు అదో వింత ప్రవృత్తి.

తన పెళ్ళి పది రోజులు పోస్టుపోన్ అవటమో లేక రామనాథంగారు వారం రోజుల క్రితం తన వద్దకి వచ్చి వుంటేనో తను వాళ్ళ అమ్మాయిని పెళ్ళి చూపులు చూసి వుండేవాడు.

See P.15

## ద్వైతం

పగలు వీధుల్లో
పూలదండలు — సన్మానాలు
రాత్రి బంగళాల్లో
చీర చిరుగులు — ఆర్తనాదాలు

—యడవల్లి సుధీర్

## నిరుద్యోగుద్యోగం

సోక్రటీస్ వించి సాత్రే వరకు
మాచియ వెల్లీ వించి మార్క్స్ వరకు
బట్టీయం వేసి—
అత్తెసరు మార్కులు స్కోరు చేసి—
శ్రమ వృత్తిని నల్లచూపు చూస్తూ—
వైట్ కాలర్ జాబ్ కోసం
కొంగ జపం చేస్తున్న విరుద్యోగివి
నేను!

—జయ

KNOW THY ROOTS:

13. NELLORE DISTRICT:

Area: 13,058 sq.km. Population: 2,006,447
Location: Longitude: 13°30'-15°50', Latitude: 79°5'-80°15'.
Rivers: Penna, Swarnamukhi, Kanderu, Paleru
Rainfall: 1041 mm.
Literacy: Junior Colleges: Govt.10, Private: Boys 6, Girls 2. Degree Colleges: Govt. Boys Girls 1, Private: Boys 6, Girls 1.
Towns & Population: Nellore 236,225, Kavali 48,036, Gudur 41,636, Venkatagiri 21,758, Sullurupeta 22,744, Nayudupeta 14,754, Kovuru 20,407, Kovarpalle 10,648.
Power: 203,937 Kw. Hospitals:12, Sp.HOsp.4, Dispensaries 81, Primary Health Centers 19, Indian Medicine 103, Unani 2, Homeopathy 5.
Industries: Small Scale 898, Heavy to Medium: 6, Capital 160,000,000 Rupees.
Food Production: 394,000 tons.
Specialities: mica, Rice production, Satellite Launching Station Sriharikota, Somasila project.

14. WEST GODAVARI DISTRICT:

Area:7,780 sq. km. Population:2,865,786.
Location: Longitude: 16°15'-17°13', Latitude: 80o50'-81°55'.
Rivers: Godávari, Tammileru, Yerrakaluva.
Rainfall: 1080 mm.
Literacy: Junior Colleges:Govt. 10, Private: Boys 12, Girls 1, Degree Colleges: Govt. Boys 4, Private: Boys 18, Girls 1.
Towns & Population:Eluru 168,148, Bhimavaram 101,940, Tadepalligudem 60,869, Tanuku 52,621, Palakollu 46,146, Narsapur 46,029, Kovvuru 28,513, Akiveedu 21,268, Penugonda 20,629, Jangareddigudem 17,227.
Power: 264,828 kw. Hospitals: 12, Dispensaries 61, Primary Health Centers 23, Indian Medicine 74, Unani 5, Homeopathy 6.
Industries: Small Scale 1841, Heavy to Medium 18, Capital: 680,000,000 rupees
Food Production: 1,078,000 tons.
Specialities: Lace disigns from Narsapur, Pottery and Porcelain items, 1200 rice mills, Gas deposits in Narsapur, Kolleru lake is big tourist attraction.

## నవ్వితే నవ్వండి

అంతేమరి !

ఒక హిస్టరీ ప్రొఫెసరు గారు "మొక్కలకు మాటలు చెబితే ఏపుగా ఎదుగుతాయని" ఏ పేపర్లోనో చదివారట. ఆయనకు ఇంటిముందు మంచి తోట వుంది. వాటికి మాటలు చెప్పే తీరిక లేక రకరకాల పత్రికలు తెప్పించి వాటి కొమ్మలకు గుచ్చేశారట ।

స్వీయగానం

అవునూ మిమ్మల్ని రెండు డజన్ల శ్లోకులు రాయమంటే పాతిక రాశారెందుకు?

వందకు చెయ్యి వెయ్యాలి కదా। ఒక రోజా వాళ్ళం కాదు కదండీ.

KELLY'S VIDEO STOP INC.

Wholesale Electronics & Video Movies

565-2230
565-2118

76-10 Roosevelt Ave.
Jackson Heights, N.Y. 11372
Telex: 961533
Kelly's Video NYK

Krishna M. Vempaty
ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including Discrimination, Real Estate, Wills, Estates, Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS
(PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

దోషి (P.13 నుండి)

కానీ బేడ్‌లక్.

బేడ్‌లక్ రామనాధంది కాదు.

తనది అనుకున్నాడు చలపతి.

అంతలోనే ఓ అయిడియా మనసులో మెదిలింది. ఇప్పుడు మాత్రం మిగిలిపోయింది ఏముంది. తనకి పెళ్ళి అయిన విషయం రామనాధంకి ఎలానూ తెలియదు. కాబట్టి ఒకసారి తనువెళ్ళిఊరికే తమాషాగా పెళ్ళిచూపులు చూసివస్తే ఎలా వుంటుంది? తరువాత ఏదో ఒకటి చెప్పి ఆయన్ని పంపివేయవచ్చు.

మనసులో ఈ ఆలోచన రాగానే చలపతికి రామనాధంగారి మీద అభిమానం పుట్టుకు వచ్చింది.

"పెద్దగా కట్నంఇవ్వలేను. అమ్మాయి పేరుమీదబ్యాంకులో పదివేల రూపాయలు దాచాను" అన్నాడు రామనాధం ప్రతిమలాడు తున్న ధోరణిలో.

"మీరు ఆ విషయంలో అంత బాధపడనవసరం లేదు. అమ్మాయి అందంగా వుండి గుణవంతురాలు అయితే చాలు" అన్నాడు చలపతి అభయ హస్తం ఇస్తున్నట్టుగా.

"అమ్మాయి అందానికి లోటు లేదు—రేపు మీరే చూస్తారుగా ఎందుకైనా మంచిదని అమ్మాయి ఫోటో తెచ్చాను చూడండి" అంటూ రామనాధం చేతి సంచిలోంచి ఓ కవరు తీసి అందులోంచి ఓ ఫోటో బయటకు తీసి చలపతికి అందించాడు.

చలపతి ఫోటోని నిశితంగా పరిశీలించి తృప్తి చెందినట్లు తల ఆడించి. తిరిగి రామనాధంకి అందించబోగా "ఫరవాలేదు. మీ వద్దనే వుంచండి" అన్నాడు ఆయన.

చలపతి ఫోటోని తన జేబులో భద్రపరచుకున్నాడు.

"సరే! వచ్చే ఆదివారం సాయంకాలం ఆరు గంటలకు పెళ్ళి చూపులకి వస్తాను—అడ్రసు ఇవ్వండి"

"ఇంటి అడ్రసు ఇచ్చినా మీరు కనుక్కోవటంకష్టం నేను మీ ఇంటికి వచ్చి మిమ్మలను తీసుకువెళ్తాను—మీరు ఎక్కడ వుండటం" అన్నాడు రామనాధం.

"అమ్మో! ఈ ముసలాయన తన ఇంటికి వస్తే కొంప మునుగుతుంది.తన వ్యవహారం అంతా విమలకు తెలిస్తే ఇంకేమైనా వుందా? పొరపాటున కూడా తను ఎక్కడ వుండేదీ ఈయనకు తెలియనీయకూడదు" అనుకున్నాడు చలపతి.

"నేనుండేది మలక్‌పేటలో లెండి. మీరు పెద్దవారు. శ్రమ తీసుకుని అంతదూరం రావటం ఎందుకు? నాకు మీ ఇంటి గుర్తులు ఇవ్వండి. నేనే ఎలాగో వస్తాను" అన్నాడు చలపతి.

"అయితే సాయంకాలం అయిదున్నర నుంచీ నేను పంజాగుట్ట సిటీ బస్సు స్టాప్‌లో వెయిట్ చేస్తుంటాను. మీరు ఆ టైముకి వస్తే మా ఇంటికి తీసుకువెళ్తాను" అన్నాడు రామనాధం.

ఇద్దరూ ఒకరినుంచి ఒకరు సెలవు తీసుకున్నారు.

ఆ తరువాత చలపతికి ఆఫీసు పనిలో ఏకాగ్రత కుదరలేదు.

చలపతి ఇప్పుడు బ్రహ్మచారి లక్షణాలు తెచ్చుకున్నాడు.

తను విమలకు మొగుడనే విషయం తాత్కాలికంగా మరిచిపోయాడు.

చలపతికి ఆ రాత్రి—

కాస్త కళ్ళు మూతలుపడితే వసంత కలలో కనపడసాగింది. కళ్ళుతెరిసే ప్రక్కన విమల కనపడేది. అందుకని మెలకువలో ఉన్నా కళ్ళుమూసుకునే వసంతతో తన పెళ్ళి జరగబోతున్నట్టు ఇంకా, ఆమెతో తను హనీమూన్‌కి కాశ్మీర్ వెళ్ళినట్టు, ఇంకా చాలా చాలా ఇష్టంవచ్చినట్టు ఊహించుకుని రాత్రి అంతా కలత నిద్రతో గడిపాడు.

మరునాడు చలపతి ఆఫీసుకు సెలవుపెట్టి —

బట్టలు డ్రైక్లీనింగ్ చేయించాడు.

గంటసేపు సెలూన్‌లో కూర్చుని హెయిర్‌డ్రసింగ్ చేయించాడు.

మరునాడు తను వసంతను అడగదలుచుకున్న ప్రశ్నలు రిహార్సలు వేసుకున్నాడు.

ఆమె జవాబు చెప్పకుండా సిగ్గుతో తలవంచుకుంటుందని ఊహించుకుని తను పరవశం చెందాడు.

అనుకున్న ఆదివారం రోజున. సమయానికి చలపతి పంజగుట్టలో బస్సు దిగాడు.

రామనాధం ఇంకా రాలేదు.

చలపతి అసహనంగా బస్‌స్టాప్‌లో నిలబడి ఎదురు చూడసాగాడు.

సమయం ఆరు అయింది.

ఆరున్నర దాటింది.

ఏడుకూడా కావస్తుంది.

అయినా రామనాధం జాడలేదు.

ముసలాయిన తనని కావాలని ఫూల్ చేసేడేమోననిపించింది. కానీ ఇది ఏప్రిల్ ఫస్ట్ కాదు.

మనసు ప్రశాంతతని కోల్పోయింది.

మూడ్ చెడిపోయింది.

మేకప్ ఎప్పుడో పాడయిపోయింది.

రామనాధం ఎందుకు రాలేదా అనుకుంటూ చలపతి ఇంటి దారిపట్టాడు

ఇల్లు చేరేసరికి రాత్రి తొమ్మిది అయింది.

"ఎవరో రామనాధంగారట. మీ కోసం వచ్చి వెళ్ళాడు" అంది విమల.

తన ప్రక్కన ఎవరో బాంబు విసిరినంతగా కంగారుపడిపోయాడు చలపతి

అయినా పైకి కనపడకుండా—

"ఎవరాయన. మీకేమైనా చుట్టమా?" అంటూ ఎదురుప్రశ్న వేశాడు

"మాకు చుట్టమా అంటారేమిటి? వాళ్ళ అమ్మాయిని పెళ్ళి చూపులు చూడటానికి వస్తానన్నారటగదా. మిమ్మలను తీసుకు వెళ్దామని వచ్చాడట."

"నేనేమిటి? పెళ్ళి చూపు లేమిటి? ఎవరింటికో వెళ్ళవలసి మనింటికి వచ్చాడేమో" అన్నాడు చలపతి బింకంగా.

"అదేం కాదు. గోడకి తగిలించివున్న మన పెళ్ళిఫోటోలో వున్న మిమ్మల్ని గుర్తించాడు. అంతేకాక మనిద్దరికీ పెళ్ళి అయిన విషయం తెలుసుకుని ఇంతెత్తున మండిపడ్డాడు మీరు పెళ్ళి అయి కూడా వాళ్ళ అమ్మాయిని చేసుకోవటానికి పెళ్ళి చూపులకి వస్తానన్నారట. మీరు మోసగాళ్ళని వంచకులని నిందించాడు తనకి జరిగిన పరువునష్టానికి కోర్టులో దావావేస్తానంటూ వెళ్ళిపోయాడు" అంది విమల.

చలపతికి మతి పోయింది.

కాళ్ళు వణకడం మొదలుపెట్టాయి.

గొంతు ఎండిపోయింది.

మాట పెకిలి రావటం లేదు.

బస్సుస్టాపులో ఎదురు చూస్తుంటానన్న పెద్దమనిషి తన ఇంటికి ఎందుకు వచ్చాడో అంతుబట్టలేదు.

అసలు తన ఇంటి అడ్రసు ఎలా తెలిసిందో అర్థంకాలేదు.

"ఏమిటండీ ఇదంతా! మన పెళ్ళి జరిగి పది రోజులు అయినా కాలేదు. నా మీద అప్పుడే అంత అయిష్టం ఏర్పడిందా? అసలు నేను నచ్చకపోతే ఎందుకు పెళ్ళి చేసుకున్నట్టు" అంటూ విమల నిలదీసి అడగసాగింది.

"ఆ రామనాధం ఎవరో పిచ్చివాడు అయివుండాలి. అసలు అతను ఎవరో నాకు తెలియదు. నువ్వు అనవసరంగా దిగులు పడకు" అన్నాడు చలపతి.

"రామనాధం పిచ్చివాడు అయితే అవునేమో మరి. ఈ అమ్మాయి ఫోటో మీ పాంట్ జేబులో ఎందుకుంది? రామనాధం ఎవరో మీకు తెలియకుండానే వాళ్ళ అమ్మాయి ఫోటో మీ జేబులోకెలా వచ్చింది?" అంటూ విమల తన జాకెట్‌లోంచి ఫోటో తీసి అందించింది.

ఫోటో వెనకాల, "వసంత. డాటరాఫ్ కె. రామనాధం; ఏజ్ నైన్‌టీన్ ఇయర్స్" అని ఇంగ్లీషులో వ్రాసి వుంది. ఈ విషయం ఆ రోజున చలపతి గమనించలేదు

ఇక చలపతి విమలను మభ్యపెట్టలేకపోయాడు. ఆ రాత్రి వాళ్ళిద్దరి మధ్య పెద్ద తుఫాను చెలరేగింది.

మరునాడు ఆఫీసులో—

"చలపతీ: మొన్న శనివారంనాడు రామనాధం అని ఒకాయన నీకోసం ఆఫీసుకు వచ్చాడు. ఆ రోజున నువ్వు సెలవు పెట్టావు" అన్నాడు ఒక కొలీగ్.

"ఎందుకట?"

"పంజాగుట్టలో ఇల్లు ఇరుకుగా వుందని మెహిదీపట్నంలో వాళ్ళ బంధువుల ఇంటిలో ఫంక్షను ఎరేంజి చేసారట. ఆ విషయం చెప్పిపోదామని వచ్చాడు నువ్వు సెలవులో వున్నావని అంటే చాలా అర్జంటుగా ఈ విషయం చెప్పాలి అంటూ మీ ఇంటి అడ్రసు అడిగి తీసుకువెళ్ళాడు" అన్నాడు ఆ కొలీగ్.

ఇంతలో ఎవరో వచ్చి—

"చలపతీ నీకోసం ఎవరో రామనాధం అని ఒక పెద్ద మనిషి రిసెప్షన్‌లో వెయిట్ చేస్తున్నాడు" అని చెప్పారు.

తను నిలుచున్నచోటనే అదృశ్యం కాగలిగితే ఎంత బాగుండును అనుకున్నాడు చలపతి.

—'మిర్రర్'

## జోకులు

సుబ్బారావు అడవి గుండా వస్తుండేసరికి ఒక వ్యక్తి అగుపించాడు. ఆ వ్యక్తి దగ్గరకు వెళ్ళి "బాబు. ఈ అడవిలో దెయ్యాలున్నాయేంటి?" అని అడిగాడు సుబ్బారావు.

"ఏమో నాకు తెలియదు నేను చచ్చిపోయి పదేళ్ళు అయ్యింది" అని సమాధానమిచ్చాడు ఆ వ్యక్తి.

ఒక పిసినారి చచ్చిపోయేముందు తన ఇద్దరి కొడుకుల్ని పిలిచి "బాబులు. నేను చచ్చిపోయాక సమాధి కట్టాలి. అది మన వంశాచారం. అందుకు చాలా డబ్బు ఖర్చు అవుతుంది. సిమెంటు కూడా రేటులో వుంది. నన్ను కాల్చాక వచ్చే బూడిద సిమెంటులో కలిపి నా సమాధి కట్టండి. అని సలహా ఇచ్చి చచ్చిపోయాడు.

—బి. ఎ. గణేష్‌పాత్రో. చినమేరంగి

"ఏంమావా ఎక్కడికో బయలుదేరావ్?" అడిగాడు ఓ రైతు యింకో రైతుని.

"సన్నకారు. చిన్నకారు రైతులకు భూములు కొనడానికని ఋణాలిస్తున్నారటగా, అందుకని ఓ చిన్న కారు కొనడానికని పట్నం వెళుతున్నా" చెప్పాడా రైతు.

—యం. మహేష్ సాయికుమార్, వనపర్తి

కుర్చీలో కూర్చుని పొగత్రాగుతున్న భర్త సుబ్బారావుతో "ఏమండీ! సిగరెట్టు తాగితే గుండెపోటు వస్తుందండీ!" అంది భార్య తాయారమ్మ.

"నువ్వు పొడిచే పోట్లకంటే ఇది తక్కువేలే!" అన్నాడు సుబ్బారావు తాపీగా.

ఇంటర్వ్యూ జరుగుతోంది.

ఆఫీసర్: ధరలు ఆకాశాన్ని ఎందుకు అంటుకున్నాయో చెప్పగలవా?

అభ్యర్థి: భూమిమీద వుంటే మనం పట్టుకుంటామని!

—కొమ్మినేని ప్రసాద్, గుంటూరు

ఇద్దరు మిత్రుల సంభాషణ:

"నీ పాంటుకు, షర్టుకు జేబులు లేవు: క్రొత్త ఫ్యాషనా?"

"కాదు. పాకెట్ మనీ అడుగుతున్నానని మా అమ్మా, నాన్నా టైలరుతో చెప్పి ప్రత్యేకంగా చేసిన ఏర్పాటు."

ఖరీదైన దుస్తులలో ప్రయాణం చేస్తున్న మొదటి తరగతి ప్రయాణికుడిని టికెట్ కలెక్టరు టికెట్ అడిగాడు.

ఆ ప్రయాణికుడు ప్యాంటు జేబులు. చొక్కాజేబులు, సూటుకేసు తీసి వెతికాడు. కాని టికెట్ దొరకలేదు. ప్రయాణికుడు ధరించిన ఖరీదైన ఉంగరాలు. విస్తువాచి చూసి టికెట్ కలెక్టర్ "మీరు కొనే వుంటారు. ఖంగారు పడకండి" అన్నాడు.

ఆ ప్రయాణికుడు— "మీరుండండి ఆ టికెట్ కనిపిస్తే తప్ప ఏ స్టేషనులో దిగాలో నాకు తెలియదు" అన్నాడు.


—డి. వి. ఎస్. శ్రీకాంత్, మద్రాసు

# కుళింగ పక్షి - శీలత్రయము

శ్రీమతి ఉట్నూరి అన్నపూర్ణమ్మ, BRIDGEwater, NJ.

ఒక దినము కుళింగ యను చిన్నపక్షి (సంస్కృతమున "టిట్టిభము" నియందురు) సముద్రతీరమున గ్రుడ్లు పెట్టి ఎచ్చటికో పోయెను. తిరిగి వచ్చి చూచుసరికి అవి లేవు. సముద్ర తరంగములు వానిని లోనికి తీసుకుని పోయినవి. ఇక ఆ పక్షి శోకమును ఎవరు వర్ణింప గలరు? ఎట్టకేలకు గుండె నిబ్బరము చేసుకుని ఆలోచించినది. ఈ పాడు సముద్రము నా గ్రుడ్లను పొట్టన బెట్టుకొనినది. ఇప్పుడే సముద్రపు నీరంతయూ నా ముక్కుతో తోడి పైచి నా గ్రుడ్లను నేను తీసికొందును. బ్రహ్మదేవుడు అడ్డు వచ్చినను సరే! ఈ పని జరిగి తీరవలసినదే. అని ఘోర ప్రతిజ్ఞను పూని తన ముక్కుతో నీటిని పీల్చి బయట పోయుచుండెను. ఆ సమయమున త్రిలోక సంచారి యగు నారదుడు ఆ దారిని పోవుచూ ఆ పక్షియొక్క వింత చర్యను గమనించి సంభ్రమాశ్చర్యములతో క్రిందకు దిగి ఒకింత సేపు నిలచి చూచుచుండెను. ఆ పక్షి మొఖమైనను త్రిప్పి చూడక తన పనిలో నిమగ్నమై యుండెను. నారదుడు దానిని పలుకరించి, "ఏల ఇట్లు నీటిని పుక్కిలించి పోయుచున్నావని ప్రశ్నింప", జరిగిన సమాచారమంతయూ చెప్పెను. నారదుడాశ్చర్యపడి, "ఓ పిచ్చిదానా! ఇది ఎప్పటికైనా సంభవించునా? ఎన్ని యుగములకైనా నీవా సముద్రపు నీరంతయూ తోడి వేయగలవా? అసాధ్యమైన పనులనెన్నటికినీ తలపెట్టకుము", అని హితవు చెప్పెను. అప్పుడా పక్షి "మహాత్మా! కోటి యుగములగుగాక! భూమి తలక్రిందులుగుగాక! సూర్యుడు పశ్చిమమున యుదయించుగాక! ఈ పని మాత్రము విడువను. ఈ దుష్ట సముద్రమును హతమార్చువరకు, నా ప్రాణసమానమైన గ్రుడ్లను నేను తిరిగి తీసుకొనువరకు అన్నాహారము లేక, కంటిపై కునుకు లేక ఈ పనిని సాధించెదను." అని బదులు చెప్పెను. పక్షియొక్క ఆ వాక్యములు విని, "ఆహా! ఎంత సాహసము! ఎట్టి ధీరత్వము! ఎట్టి పట్టుదల! మనుష్యజాతిలోనే ఇట్టి దృఢసంకల్పురు లేరే! ఇట్టి పట్టుదలలో నూరవ వంతైనా కలిగియుండినచో మానవులెప్పుడో ముక్తి పొంది యుండెడి వారు", అని మనంబున తలచి నారదుడు తన తపశ్శక్తిచే క్షణకాలము సముద్ర జలము నింకింపజేయ, వెంటనే పక్షి తన గ్రుడ్లను తీసికొని వెడలి పోయెను.

మనుజుడు విజయము సాధించవలెననిన "పవిత్రత, సహనము, పట్టుదల" అను శీల త్రయమును కలిగియుండవలయును.




WITH THE BEST COMPLIMENTS FROM:

V E N K A T A S. G O R T I

ATTORNEY AT LAW

349 East 149th Street

Suite 710

BRONX, NY 10451.

(212) 292-4403

01845 1284

N. SETHIA (N.Y.), INC.

IMPORTERS OF BURLAP & HEMP

EXPORTS - YOU ASK, WE WILL SUPPLY

*Vivek Bendre*

VICE PRESIDENT

310 MADISON AVENUE, SUITE 704

NEW YORK, N.Y. 10017

TEL: 212/557-1114/15/54

TLX: WU 128250

# కథ ఎస్కలేటర్ — మీనా

అర్ధరాత్రి వేళ దూరంగా ఎక్కడో సైరన్ కూత. ప్రక్కన చర్చిలో గంట ఠంగున మ్రోగింది. ఒంటిగంట! - కాలిబాట కటూ యిటూ పూరిగుడిసెలు. వెన్నెల తెర కప్పుకుని వెన్న ముద్దల్లా వున్నాయి. ఉండుండి వీచే పిల్ల తెమ్మెరలు. వాసుదేవ్‌కి తమ వూళ్ళో చెరువు కింద గుడిసెల్లో చాకలివాళ్ళు సాయంత్రం మసక చీకటిపడే వేళ చిదుగుల పొయ్యిల మీద వంటలు చేసుకోడం గుర్తొచ్చింది.

చీకటి నలుపుమధ్య ఆరెంజి కలర్ వెలుగులు విరజిమ్మే మంటలు ఓ అద్భుతమైన వర్ణ చిత్రాన్ని కళ్ళ ముందుంచుతాయి ఇప్పుడీ వెన్నెల్లో ముడుచుకు పడుకున్న గుడిసెలు. వాటి లోపల ఆకలికి అరుస్తున్న పేగులూ, చలికొరికే ఎముకల గూళ్ళు. ఎండుపుల్లల్లాంటి బడుగు జీవులూ— గురించి ఆవేశంగా ఓ ఉపన్యాసం దంచేస్తాడు కామేశం మిప్పుడు కదిలిస్తే— ఏ దృశ్యమైనా, జీవితమైనా దగ్గరికెళ్ళి లోతులూ, లోసుగులూ చూడకపోతే అందంగానే వుంటుంది. అందమైన భావాన్ని ఖూనీ చేయించడం యిష్టంలేక ఏమీ కామెంట్ చెయ్యలేదు భావుకత్వం చావని వాసూ.

సగం నిద్రా సగం మెళకువాగా చూసిన సెకండ్‌షో సినిమాలో దృశ్యాలేవీ గుర్తు రావడంలేదు. మొదటిసారిగా 'ఎస్కలేటర్' ఎక్కిన అనుభూతి తప్ప-మామూలు మెట్లమీదుగా ఎక్కినట్టు అడుగు పై మెట్టుమీద వెయ్యబోయి కాళ్ళకింద మెట్టు దానంతటదే పైకి జరగడంతో తూలి కొద్దిగా ముందుకు పడబోయాడు-ఫ్రెండ్లీగా తన భుజంచుట్టూ చెయి వేసినట్టే వేసి పరువు కాపాడాడు కామేశం. చివరిమెట్టుమీదికొచ్చాక- కాదు కాదు-మెట్టు తమని చివరి దాకా పైకి తీసుకొచ్చాక ఆటోమేటిగ్గా లోపలికెళ్ళిపోతున్న మెట్టుని చూసి అడిగాడు—

"అయితే ఈ మెట్టు మళ్ళీ కిందికెళ్ళిపోతుందికదూ లోపల్నించి?"

"అవును. మళ్ళీ మనలాంటి వాళ్ళని పైకి తీసుకొచ్చేందుకు. రంగులరాట్నంలో లాగే తిరుగుతూ వుంటుంది. కాకపోతే యిందులో కిందినుంచి పైకెళ్ళే మెట్లే కన్పిస్తాయి. పైకెళ్ళినవి తిరిగి క్రిందికి రావడం మనకి కన్పించదు"—కామేశం తనకి అర్థమైనంత వరకు వివరించిపారేశాడు. తెలియని విషయాల్ని గురించి కూడా తెల్సినట్టు మాట్లాడెయ్యటం అతన్లో కళ. తనలాగా ముడుచుకుపోడు.

ఎవరికివాళ్ళే గంభీరంగా, అతి నిశ్శబ్దంగా కూర్చునివున్న హాల్లో ఊపిరి బిగబట్టి నోరు మెదపకుండా కూర్చున్న తన చెవిలో అతి మెల్లిగా గొణిగాడు కామేశం.

"ఎస్కలేటర్ చూపించటానికే ఈ హాలుకి లాక్కొచ్చాను. మొదటిసారి భలే థ్రిల్లింగా వుంటుంది కదూ! ఓ ఫ్రెండెవడో చెప్పడంతో నేను చాలా ప్రిపేరయ్యే వచ్చాను అయినా మొదటిసారి నీలాగే పడబోయాను. పైకి గంభీరంగా కన్పిస్తారుగాని అందరూ అంతేలే"—

తను కొంచెం సిగ్గుపడ్డా, ఆ మాటల్తో కాస్త రిలాక్సయాడు — "ఇంత చూట్టానికి రెండు మూళ్ళారు రూపాయలు క్షవరం — రాత్రి భోజనానికి గుడ్‌బై" అని తననుకున్నట్టే అయింది.

పొట్లం అందుకుని, బండివాడిచ్చిన పచిపైసల బిళ్ళ భద్రంగా జేబులో వేసుకుని పోజుగా అడిగాడు కామేశం — "రోజుకెంత సంపాయిస్తావోయ్?"

"ఎంత సార్! ఆడికి మిర్చి కానేద్దే లేదు. పిండి. మసాలా అన్న ధరలు ఆస్మానేనాయె. మా తాతల కాలంలైతె...."

"తాతల కాలం వదిలెయ్. నువ్వెంత సంపాయిస్తావేంటి రోజుకి?"

"రోజుకింతనేం జెత్తిం సార్. గిదే మన్న హూటక్లె కిలా, సర్కారిసౌకిరా? కొత్త సీనిమ రిలీజునాడు మావనై పాతేక- ముప్పై రాత్రాను సీనిమ మంచిగవోతె మాకు మంచిగనుంటది గిరాకి."

"సగటున రోజుకెంతవై సంపాయిస్తావా?"

ఆఁ దగ్గరగ్గర ఎందుకుసార్. గివ్వన్నడగబట్టిను. పేపర్లకి స్తర..పత్రికలల్ల రాస్తరా? గప్పుడెప్పుడా మా దోస్తుదెచ్చి సూపెట్టిండు పోటువలు సుత ఏసిన్రుగద? ఎందుకుసార్ మా కతలన్ని గట్ల రాసినోల్లకు పైసలిస్తరట గద పేపార్లోల్లు?"-కామేశమే మోగాని. అదిరిపోయాడు తను అమ్మో- చాలానాలెడ్జివుందే అపన్నేతనైనా బావుణ్ణు-గుమ్మంలోకొచ్చిన ముష్టి దానిమీదా, అద్దెకొచ్చిన ఇంటాయనమీదా కథలూ, నాటికలూ రాసి సంపాయించేయొచ్చు- దేనికైనా తెలివితేటలుండాలి! భార్య కూరగాయలు పండించి మిర్చీ సప్లయిచేస్తే వీడిలాగే బజ్జీ లమ్ముతుంటాడు వీడి కొడుకు ఏఎస్సి., బి. సి. సర్టిఫికెట్తో పట్టుకుని డాక్టరో, కలక్టరో అయిపోతాడు తన కొడుకు గ్రాడ్యుయేటై కండక్టరో. గుమాస్తానో.... నవ్వొచ్చింది వాసుదేవ్‌కి. తనకి గతిలేదింకా ఏ కండక్టరుగానో. గుమాస్తాగానో. కాదు కనీసం ఆఫీసులో అటెండరుగానైనా. ఆలూ లేదు చూలూ లేదు. కొడుకునేం చెయ్యాలని ఆలోచన! వాడు డాక్టరైతే మాత్రం, కలక్టరైతే మాత్రం తననుద్ధరిస్తాడా? పుట్టినప్పట్నుంచి ముందు వాణ్ణే తను సాకద్దూ. ఈనాటికి తనింకా నాన్నమీదే ఆధారపడుతున్నాడు. నిరాఘాటంగా సాగే నిరుద్యోగ పర్వంలో ఓ చిన్న చిగురంత ఆశ ఈవేళ్టి ఇంటర్వ్యూ.

మలుపుతిరిగి మెయిన్ రోడ్డు మీదికొచ్చారు కొంతమేర వెలుగూ కొంతమేర చీకటీ-స్ట్రీట్ లైట్లు సృష్టించే వెలుగునీడల్లో పొడుగ్గా పొట్టిగా అవుతూన్న తమ నీడలు చూసుకుంటూ ఇద్దరూ మౌనంగా నడుస్తున్నారు. రోడ్డు కటూ ఇటూ ఎత్తైన మేడలు విశాలమైన కాంపౌండ్ మధ్యలో సమున్నతంగా, సగర్వంగా—వెండిబాకులు పట్టుకుని కావలా కాస్తున్న సైనికుల్లా వెన్నెల కాంతిలో కొబ్బరిచెట్లు-డబ్బున్నవాడి మనసులో దొంగభయంలా మేడల్లో అక్కడక్కడా ఒక్కో మూల గదిలో మినుకు మినుకుమంటూ లైట్లు.

విశాలమైన రోడ్డు. మేడలమధ్య ఆరిస్టోక్రసీ నింపుకుని ముభావంగా పల్కరించిపోతున్న గాలి తెమ్మెరలు. అర్ధరాత్రి నిర్మానుష్యంగా వుండే వీధుల్లో తిరగడం ఎంత చక్కటి అనుభూతి! ఇలా నిమ్మళంగా నిశ్శబ్ద పురాత్రుల్ని అనుభవించడం మాత్రం ఎప్పటికీ సాధ్యపడుతుందా?

"ఈ నిశ్శబ్ద (నీరవ) నిశీధిలో" వాసుదేవ్‌లో భావకవి గొంతుకడ్డంపడి కొట్టుకుంటున్నాడు. సడన్‌గా తట్టిందతనికి. కామేశం అంతసేపు మౌనంగా వూరుకునే మనిషి కాడు.

"ఏమిటి నువ్వేం మాట్లాడ్డమేలేదు కామేశం?"-అడిగాడు.

"అక్కడికి నువ్వు మాట్లాడుతున్నట్టు! ఏం లేదురా. వుట్టినే"అన్నాడు పొడిగా కామేశం.

"కాదు నువ్వెందుకో మూడీగావున్నావు. లేకపోతే ఇంత సేపు మౌనంగా వుండే వాడివా? కాస్సేపాపరా బాబూ అంటే విననివాడివి!"-

"ఆపకుండా వాగేవాడెప్పుడూ ఆలోచించడనా నీ ఉద్దేశ్యం? నువ్వు గమనించేవా? రెండు భిన్న ప్రపంచాలు చూశాం మనమిప్పుడు—"

"ఏవిటీ.... ఓ! అవును.... సినిమా! అది నిజంగా మరో ప్రపంచమే! పనికిరాని ప్రపంచం! మన ప్రపంచానికి దగ్గరగా వాస్తవికత ప్రతిబింబించే సినిమాలిప్పట్లో ఏమొస్తున్నాయసలు? ఆ మాటకొస్తే నవలలూ, కథలూ మాత్రం! ఏ నవలారాణిని చూసినా ఓ కలల ప్రపంచం సృష్టించడం తప్ప కాస్త కాళ్ళు నేలమీద ఆన్చి తన చుట్టూ ప్రపంచాన్ని చూసేదెక్కడ?"

"ఏడిసినట్టుంది! నీ 'ప్రపంచ' చరిత్ర కాస్తాపుతావా? కాఫీ లైఫైనా ఓ పదిహేన్నిముషాలుంటుంది గాని సినిమా ఎఫెక్టెంతసేపురా....దాన్నెవరు ఇంత సేపు గుర్తెట్టుకునేది?"

"మరి?"—

"ఇందాక మనవొచ్చిన దారి....ఆ గుడిసెలు....ఇక్కడీ మేడలు....నాకేవిటో మనసు జీర్ణించుకోలేనంత బాధేస్తుంది. ఈ మేడలు చూస్తుంటే ఏవిటో అలర్జిగ్గా వుంటుంది"-

"గట్టిగా అనకు. దాన్ని జెలసీ అంటారు- మనకు లేనిది మరోడికి వున్నదే అని!"-

"నాన్సెన్స్! అదికాదు-ఎంత ఆర్థిక అసమానత వుందో మన సొసైటీలో? మనది పేద దేశం అంటారు. ఎవరి నోట విన్నా డబ్బు లేదులేదన్న మాటే! సిమెంటు కొరతంటారు అన్ని ధరలూ ఆకాశానికంటుతున్నాయంటారు. కాస్టాఫ్ కన్‌స్ట్రక్షన్ పెరిగిపోయిందంటారు. ఈ మేడలన్నీ ఎక్కణ్ణుంచి పుట్టుకొస్తున్నాయ్? ఈ రోజు చూసిన ఏరియాని మరి నాల్రోజులు పోయాక చూస్తే గుర్తుపట్టలేవు. అంతస్తులమీద అంతస్తులు లేస్తాయ్. ఆ గుడిసెలింకా నేలమట్టమవుతాయి ఇహ పెళ్ళిళ్ళమాట సరేసరి. సీజనొస్తే చాలు మేరేజీ హాళ్ళు, గుళ్లూ, యిళ్లూ ఆఖరికి వేసవి సెలవలుగదా-స్కూళ్లు సైతం ఏవీ చాలవు. ప్రెజెంటేషన్లకి సామాన్యుడి జీతం డబ్బులు సరిపోవు— లక్ష వున్నవాడికి మరో రెండు లక్షలు కట్నమిచ్చి పెళ్ళిళ్ళు చేసేవాళ్ళు చేస్తూనే వున్నారు. కట్నాలు చాలక వళ్ళు "కాలి" ఇళ్ళు గుల్లయి చచ్చేవాళ్ళు చస్తూనే వున్నారు. ఎంత అసమానతో చూడు. ఇదంతా పోవాలంటే విప్లవం రావాలి. పరుల పొట్టలు గొట్టి సంపాయించే ఒక్కొక్కణ్ణీ బైటికిలాగి నడివీధిలో పెట్టి షూట్చేసి పారెయ్యాలి. డబ్బంతా దేశంలో అందరికీ సమానంగా పంచెయ్యాలి!"—

"నీ పేరు కామేశం కాదు. ఆవేశం అని పెట్టాల్సిందిరా. మరీ అంత బిట్టర్‌గా మాట్లాడ్తావేం? మేడకట్టిన ప్రతివాడూ, పెళ్ళిచేసిన ప్రతివాడూ లక్షాధికారి కాడురా!" వాసుదేవ్ గొంతులో ఏదో బాధ తొణికిసలాడింది.

వాసుదేవ్ ఓ పెద్దమేడ. విశాలమైన ఆవరణ వున్న కాంపౌండులోకి పెద్ద గేటు పక్కనున్న మరో చిన్న గేటు తెరుచుకుని అడుగుపెట్టాడు. కామేశాన్ని లోపలికి రానిచ్చి గేటు బోల్టు వేసి అన్నాడు — "ఇది మా చిన్నాన్నగారి మేడ లాడ్జిలో దిగితే రేపొద్దున మనం ఇంటికెలా చేరాలో తెల్సుగా. అందుకే ఈ రాత్రి కిక్కడ బస చెయ్యొచ్చని తీస్కొచ్చాను—"

కామేశం విస్తుపోయి చూస్తున్నాడు— ఖరీదైన మేడకి తగ్గట్టుగా ఇంటిముందు అందమైన తోట, గారేజిలో కారు. తనతో సమంగా రెండుగదుల అద్దె కొంపలో వుండే గుమాస్తా కొడుకు వాసుదేవ్‌కి ఇంత ఖరీదైన చిన్నాన్న వున్నాడనుకోలేదు. అందుకేనేమో, మేడలున్న వాళ్ళమీద అంత సానుభూతి వీడికి! లాడ్జిలో దిగితే డబ్బు ఖర్చని ఈ మేడలో బస చెయ్యటమా! ఏ రైల్వే స్టేషన్లోనో, బస్టాండులోనో, పార్కులో బెంచీమీదనో పడుకుంటే సరిపోలా? పోయేవాడు తను పోకూడదూ: మధ్యలో తననెందుకు పిలవడం?

వాసుదేవ్ మేడపక్క చిన్న సందులోంచి వెనగ్గా లోపలికి ఓ చిన్న అవుట్ హవుస్ లాంటి దాని ముందుకు వెళ్ళి, 'చిన్నాన్నా' అని పిల్చాడు రెండో పిలుపుకి తలుపు తీసుకుని లుంగీ సవరించుకుంటూ వచ్చాడాకాయన.

"రా రా! ఇప్పుడొచ్చావేమిటి. మళ్ళీ ఏదైనాఇంటర్వ్యూనా?లోపల్రండి బాబూ"-అన్నాడాయన గుమ్మంలో నిలబడే.

"అవును చిన్నాన్నా మంచి నిద్దట్లో డిస్టర్బ్ చేసినట్లున్నాం....? అవునూ.. ఆ మూలుగెవరూ?"-వాసుదేవ్ బైట నించునే అన్నాడు. అప్పుడే గమనించాడు కామేశం కూడా. లోపల్నుంచి ఓ మూల్గుతున్న ఆడ గొంతుని.

"మీ పిన్నేరా. వారం రోజుల్నించి జ్వరం. ఇప్పటిదాకా పేలిపోతూనే వుంది! ఇప్పుడే కాస్త కన్ను మూత పడింది. ఇంతలో మళ్ళీ అలికిడికి లేచినట్టుంది."

"అరెరె ఎంత పని! మేమొచ్చి ఇబ్బంది పెట్టేశాం కదూ! జ్వరం వారంనుంచి తగ్గకపోవడమేమిటి చిన్నాన్నా. ఏం జ్వరం?"

"ఏముందిరా? ఇంటి వెనక డ్రైనేజి దోమలు. జ్వరం తగ్గకపోవటానికీ మరేం లేదు. ఒంట్లో రెసిస్టెన్స్ లేదంటాడు డాక్టరు.

See P. 19

# సంస్కృతి

– ప్రొఫెసర్ వేమూరి వేంకటరామనాధం*
NAIROBI, KENYA

పత్రిడి

తిరుపతిలోన కాలిడినదే సరి యెంతయొ తల్లడిల్లు నా
చరణ శిరమ్ముగా నొడలు: చూడ్కులు కొండలపైని స్వర్ణ గో
పురము పయిన్: తలంపు లట పొల్చిన నీ ప్రణవస్వరూపమున్
దరత పయిన్: ముడుల్‌వడిన నాడులు నీపను నేదొ యూహపై.

ఎన్నియొ గంట లాయెగద యిప్పుట కొండకు వచ్చి కాని నీ
సన్నిధి దక్కు సూచనల సవ్వడియున్ వినరా దదేలొకో
యన్న బెడందతో గ్రహణమండలి జాబిలిబింబ మట్లుగా
నున్నది నా మనస్సు కుదు రొందక వ్యాకులతావిశీర్ణమై.

అంతటి మిక్కుటమ్ముగ తనంతనె రూపడి పోయినట్లుగా
స్వాంతము తేటవారును భవత్‌శుభదర్శనభాగ్య మబ్బె న
న్నంతనె. కుంభవర్షపు టనంతర మంబుదనీలముద్ర ర
వ్వంతయు లేని యాకసము వంతున, కాంతిమయ ప్రశాంతిలో.

నీరాజనము

ఆలయ గర్భమం దరుణహారతిదృశ్య మదెంత సొంపొ. నీ
మ్రోలనె శ్రీనివాసుడుగ రూపము దాల్చిన భోగమూర్తి కా
జ్వాలల హేలలో ప్రథమ భా పరివేష మనంతరమ్ము నీ
వాళి తదేక దీక్ష గమియం దపియించెడు నీ పదాబ్జ రే
ఖాలఘు దివ్యతాంశమున కంతట గ్లౌసుషమాతిరిక్త ప
ద్మాలయమైన వక్షమున కాపయి వెల్గుతుపాను లీను తే
జోలసి తేక్షణమ్ములకు, చూడ్కుల నింపెడు నూర్ధ్వపుండ్ర శో
భాలలితమ్ము నీ నుదుటి వజ్రకిరీట మయూఖకోటికిన్.

గణనాతీతము నీ యనశ్వర దయాంక స్నిగ్ధమౌ మూర్తికిన్
క్షణమాత్ర ప్రతిబింబమున్ నిలుపు నీ కర్పూర నీరాజన
ప్రణవ ప్రాభవ ఫుల్లతన్ వికచ నేత్రానంద సంవర్ధియౌ
ఘృణిగా నద్దుకొనం గలట్టి మహితాదృష్టమ్ము నర్థించెదన్.

బారులుతీర్చి నిల్చు జనవర్గము ఱెప్పలు బొమ్మలైనటుల్:
హారతిపళ్ళెరమ్ముగతి నంటి హసించెడి కంటిపాప ల
ల్లారును కెంపుతోరణము లట్టులు, జ్యోతులమాల లట్లు, నీ
హారకణాలు భాను కిరణాళి ధరించెడు క్రొన్ననల్ బలెన్.

నయనసమ్పన్నము

అనుకొన నట్టి పూర్వసుకృతాంశము గావలె నేటిరేయి సాం
త్వనసుఖదమ్ము నీ నయన దర్శనలాభము: పూలసొంపులున్
కనకపు భూషలున్ నొసట కస్తురి పూతలు లేని దివ్య వీ
క్షణరుచులన్ శిలాగత నిసర్గతలో కనుగొంటి నో ప్రభూ.

<u>Our contributor</u>: PROF. V.V. Ramandham was a professor of commerce in Andhra & Osmania University. After spending nearly 20 years in the U.N. NEW YORK he is on a special assignment in Kenya. Prof Ramanadham is an author of many dance dramas and poems.

You have a friend



FOR YOUR EVERY BANKING NEED

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

DEPOSIT ACCOUNTS
CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account
INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business
OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers


STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.
* OUR SPECIALITY – BANKING BY MAIL *

For Your Dining Pleasure
Visit



VEENA
INDIA RESTAURANT
Vegetarian & Non-Vegetarian
North & South Indian Cuisine

75-14 Broadway
ELMHURST, NEW YORK 11373
(212) 672-0100

Lunch Friday thru Sunday
Dinner Tuesday thru Sunday
Closed—Monday

VEENA THALI ...ONLY $4.95

ఎస్కలేటర్—

(P.17నుండి)

అంతకంటే మరేంలేదు. ఆ మాటకేంగాని. ఆరుబైట మంచం వేస్తాను. కాస్త గాలైనా వుంటుంది దోమలకి తోడు. పొద్దుపోయింది రేపొద్దున మాటాడుకుందాం—" అంటూ చిన్నానన్న మంచం ఓ దుప్పటి. రెండు దిళ్ళూ తెచ్చి బైటపడేశాడు.

"మంచినీళ్ళు తాగుతారేం రా?" అంటూ వెంటనే లోపలికి వెళ్ళాడు. వెళ్తూంటే వెనక వీపు మీద బనియన్ చిరుగులు స్పష్టంగా కన్పించాయి వెన్నెట్లో—

"తాగుతాంలే చిన్నానాన్నా.... ఏమిటో అతిథి మర్యాదలన్నీ చేస్తున్నావు! నే వస్తున్నాలే— ఏం పిన్నీ.... ఎలా వుందీ?" అంటూ లోపలి కడుగుపెట్టున్నాడు వాసుదేవ్. "ఢా" మన్న మాడు చితికేలా శబ్దం చేస్తూ పెట్టింది గుమ్మం ఒక్క క్షణం కళ్ళముందు మెరపులా పెద్ద వెలుగు పరుచు కొన్నట్లయి వెంటనే కళ్ళు చీకట్లు కమ్మాయి. తల దిమ్మెక్కింది.

"అర్రెరే.... నిద్రవేళ ఎంత దెబ్బ తగిలించుకున్నావురా నాయనా. తలొంచుకు నడవాల్సింది. నేనైనా చెప్పలేదు. మీ బావ కూడా అంతేరా అంగుళం తక్కువగా ఆరడుగులుంటాడేమో. వచ్చిన వక్రైండు సార్లూ ఇలా సన్మానం జరిగేసరికి ఆయనిక స్ట్రయిక్ చేశాడు "అంత కొంప వుంచుకుని ఏం ఖర్మ. మీ వాళ్ళు పెద్దింట్లోకి మార్తేగాని నేను మళ్ళీ రాను" అన్నాట్ట....ఏం చేస్తాం చెప్పు.... ఇంకా ఎన్నాళ్ళనుభవించాలో"— చిన్నానన్న కుండలో నీళ్ళు కాసిని మాడు మీద చల్లేసరికి కాస్త తెప్పరిల్లాడు వాసు- చిన్నానాన్న పొడగరే! అలవాటైపోయుం టుంది వంగి నడవడం—అప్పుడే కాస్త తేరి పార చూశాడు చిన్నానన్నకేసి. ముసలితనం కాదు - బాధ్యతలూ బరువులూ కృంగ దీశాయాయన్ని. సగానికి సగం వంగిపో యాడు మనిషి—గ్లాసుతో మంచినీళ్ళు తన వెనగ్గావచ్చి నిల్చున్న కామేశాని కందిం చాడు.

పిన్ని కళ్ళు తెరిచి చూసింది వాసుని. గుర్తుపట్టినట్టుగా కళ్ళు మెరిశాయి. 'ఎవరూ' అన్నట్లు కామేశంకేసి చూసింది.

"మా ఫ్రెండు కామేశ్వర్రావు పిన్నీ. ఇద్దరం ఇంటర్వ్యూకి వచ్చాంలే. పడుకో పడుకో..పొద్దున మాట్లాడుకుందాం. జ్వరం తగ్గిపోతుందిలే-నేనొచ్చేశాగా మీ గోవిందు దొచ్చేసినట్లే- వాడేనేంటి డాక్టరు? నేనూ మాటల్తోనే నీ జ్వరం చిటికెల్లో తగ్గించే గల్ను!" అని పిన్ని మొహంలో ఓ తేట నవ్వు తెప్పించి బైటికి కదిలాడు.

—దుప్పటి నిండా చిరుగులు. అందుకే ఆయన పరవకుండా పెట్టి వెళ్ళినట్టున్నాడు- సాయం చెయ్యబోయాడు కామేశం వాసూకి పక్క వెయ్యడంలో. దిళ్ళు దూదంతా ఒక చోటికిచేరి మాసిన కంపు కొడ్తూ రాళ్ళలా వున్నాయి.

* * *

టైం దాటిపోయింది. పట్టపగల్లా వెన్నెల కళ్ళల్లో పొడుస్తోంది. నిద్ర రావడంలేదు. కామేశం ఎదురుచూస్తున్నాడు వాసు ఏదైనా మాట్లాడ్తాడేమోనని! తనిందాక మాట్లాడిం దానికి ఈ ఆవరణలో అడుగుపెడ్తూ తనను కున్నదానికీ సమాధానంగా ఏదైనా అంటా డని. ఇక వూరుకోలేక తనే పిల్చాడు.

"వాసూ?"

అందుకోసమే ఎదుర్చూస్తున్నవాడిలా "ఊఁ" అంటూ వెల్లికిలా తిరిగాడు. అటు తిరిగి పడుకున్న వాసు.

ముసురుతున్న దోమల్ని చప్పట్లు కొట్టి రెండు అరచేతుల మధ్య చంపటానికి ట్రై చేస్తున్న కామేశాన్ని చూసి నవ్వుతూ అన్నాడు—

"మనం అరవ్వాళ్ళలా లుంగీల్తో దేశ మంతా తిరగడం అలవాటు చేసుకున్నా బావుండేదిరా. ఈ క్షణాన్న కట్టుకున్న లుంగీ విప్పి కప్పుకునే దుప్పటి చేసుకునే వాళ్ళం —ప్చ్ — మా చిన్నానన్న చాలా బాధ పడ్తుంటాడు మనకవన్నీ సప్లై చెయ్యలేక పోయినందుకు—"

చంద్రుడు నట్టనడి నిశీధిలోంచి పశ్చి మానికి జరుగుతున్నాడు. మేడ నీడ వెన్నెల కళ్ళలోకిపడకుండా అడ్డుపడ్తోంది. మందంగా వీచే చిరుగాలిలో డ్రైనేజి కాలువ మురుగు వాసనా, ఎక్కణ్ణుంచో మల్లెలవాసనా కలిసి వచ్చి సందిగ్ధావస్థలో పెడ్తున్నాయి.

"....ఆయన్ని చూస్తే జాలేస్తుందిరా. వుండడానికి సొంతిల్లంటూ ఇంత పెద్ద మేడ వుందా? అది ఆయనుండానిక్కాదు. ఆయన కది ఎప్పటికి ప్రాప్తమో-పెద్ద డాక్టరుకదా అని మా వేదక్కకి పాతికవేలు కట్నమిచ్చి అదీ అప్పుచేసి.. మా బావతో పెళ్ళి చేశాడు. ఆ అప్పు యింకా తీరిందో లేదో నాకు తెలీదు. ఈనకి డాక్టర్ల క్రేజు. మా గోవిందాన్ని మెడిసిన్ చదివిస్తున్నా డిప్పుడు. మా బావకేంటి తెల్సునా? ఇంత పెద్దిల్లూ తన బావమర్దికే కట్టపెడ్తారుగాని తనవాటా చిల్లిపైసా వుండదుగదాని ఆయన బాధ! అందుకే ఆ యింట్లోకి మార్తేగాని అత్తారింటి ముఖం చూడనంటాడు అదేం— బ్లాక్‌మనీ పోసి కొన్నాడా మా చిన్నానన్న! ప్రతి రక్తంబొట్టూ వెచ్చించి, ఇటుక్కీ ఇటుక్కీ మధ్య కాంక్రీటు కామ. తన కండలు కరిగించి పెట్టి కట్టాడు తన జీతంలో బేసిక్ పే మాత్రం తీసుకుంటూ మిగతా జీతమంతా లోనుకి కడ్తున్నాడు. ఆ మేడలో అద్దెకుండి అన్నీ అనుభవిస్తూంది ఎవరో తెలుసా? ఓ సివిల్ అసిస్టెంట్ సర్జన్. అత గాడి తండ్రి ఏం చేసేవాడో తెల్సా? చేసే వాడేంటి, ఇప్పటికీ చేస్తున్నాడని చెప్పు కుంటారు. ఇందాక చూశామే—మిరపకాయ బజ్జీలవాణ్ణి! ఈయనింకొంచం పరువుగా పదమంది యిళ్ళలో వంటపని చేస్తాడు. ఈయనా. మా చిన్నాయనా,ఇందాక చూసిన ఆ మిర్చీబండీవాడూ తండ్రులంతా ఒక టేరా! తమ బతుకులెలా బండలైపోయినా కొడుకుల.మనవల ఆస్తులు ఎలాపెంచాలాని చూస్తారు"—వాసూ సాగిపోతున్నాడు.

"డెస్-వైడూయూ పిటీ దెమ్‌రే? పేరెం టల్ కేర్ జంతువుల్లో కూడా వుందిగాని- ఎంతవరకు? పిల్లలకి రెక్కలొచ్చి తమ బ్రతుకు తాము బ్రతికేదాకానే— ఈ తాపత్రయాలన్నీ మనుషుల్లోనే ఎందుకు మరి?" కామేశం అస్వితగిలాడు.

'ఎందుకన్నాగానీ.... నువ్వన్న పేద గొప్ప వర్గాలు విడివిడిగా ఎక్కడున్నాయో చెప్పు. ఒక తాత, ఒక తండ్రి పేదరికంలో రెక్కలు ముక్కలు చేసుకుంటే ఒక మన వడు, ఒక కొడుకు, అలా కొన్ని కుటుం బాలు ధనవంతమవుతున్నాయ్. ఆ కుటుం బాలు ఇంకిన్ని తరాలకి సరిపడా ఆస్థిని పెంచాలని తాపత్రయపడ్తుంటాయ్.

నువ్వనే అసమానత ఎక్కడుందిచెప్పు? రెండు ప్రత్యేకవర్గాల మధ్యా? కాదు. అందాకా వెళ్ళేముందు అది తల్లిదండ్రు లకీ, పిల్లలకీ మధ్యనే పుడ్తోంది. పెరుగు తోంది— కాటన్ పేంట్ తొడిగే తండ్రి కొడుక్కి టెరీకాటన్ పేంట్ కుట్టించాలని తాపత్రయపడ్తాడు. తను పచ్చడి మెతుకులుతిన్నా తల్లి పిల్లలకి పప్పూ కూరతో అన్నంపెట్టాలనుకుంటుంది తామనుభవించలేనివన్నీ తమ పిల్లలకి సమ కూర్చాలనుకుంటారు— ఎందుకు? కేవలం ప్రేమవల్ల. అభిమానంవల్ల మొదలైన ఈ తేడాలు ఎందాకా పోతాయంటే, ఎక్కళ్ళేని అసమానతలకీ ఇవేమూలకారణాలవుతాయి. ఇందాక నువ్వన్నావు చూశావా-రెండు భిన్న ప్రపంచాలని! ఆ రెంటికీ మధ్య మరో ప్రపంచం వుంది మధ్యతరగతని! అందులో తల్లి దండ్రులనేవాళ్ళు తాము క్రిందిమెట్టుమీదికి దిగుతూ పిల్లల్నిమాత్రం పైమెట్టుమీదికి పంపించాలని తాప త్రయపడ్తుంటారు. ఓ రకంగా చెప్పాలంటే ఇందాక థియేటర్లో మనం చూశామే. ఆ ఎస్కలేటర్లా పిల్లల్ని పైకి తీస్కొచ్చి తాము మాత్రం క్రిందికి జారి పోతుంటారు- దీనికే నిస్వార్థమైన ప్రేమ, త్యాగం అనే పేర్లు పెడ్తుంటారు, కష్టపడే మనిషి ముందు తన సౌఖ్యం చూసుకోవాలి. తమప్రేమల్ని వ్యక్తపరిచేమార్గాలు మార్చు కోవాలి. కష్టపడి సంపాయించుకోగలశక్తిని, అవకాశాన్ని, ఉద్దేశ్యాన్ని పిల్లలకి కల్పిం చాలి. అప్పనంగా వచ్చే ఆస్థిమీదా,ఆదాయం మీదా ఆశపడే మనస్తత్వంలేకుండా పిల్లల్ని తయార్చెయ్యాలి. ప్రతిమనిషీ అలా చేస్తే యిక నువ్వనే అసమానత."

"అంత తేలిగ్గా భావవిప్లవాలు వచ్చేస్తా యనుకుంటున్నావా. మై డియర్ భావకవీ! మనుషులు తరతరాలుగా బండబారిపోయి వున్నారు. స్వార్థంగా మారిపోయిన ప్రేమ బంధుప్రీతితో చుట్టూ రక్షణకవచ మేర్ప రచుకుని, నీ. సున్నితమైన నీతి సూత్రాలకి కదలిపోయే, కరిగిపోయే స్థితి ఎన్నడో దాటిపోయారు.ఆ కవచాన్ని తుపాకిగుళ్ళతో తప్ప ఛీల్చలేవు బ్రదర్—గాంధీగారి కాలం దాటిపోయి చాలాకాలమైంది భాయ్! ఆయన గారిప్పుడు అడ్డమైన ప్రతి పార్టీ నాయకుడి నోట్లోనూ నానిపోతున్న ఆయుధం! కామే శానికి గాంధీగారి అహింసా సూత్రమంటే ఎంత మంటో వాసూకి తెలుసు. తనని అవ మానించడానికే ఆ ప్రసక్తి తెచ్చాడిప్పుడు. తమాయించుకుని అన్నాడు వాసు.

"కావచ్చు కామేశం.... నేనిప్పుడు పార్టీ రాజకీయాల గురించీ,పొలిటికల్ సిద్ధాంతాల గురించీ మాట్లాడ్డం లేదు. నీలా "విప్లవం" అనే ఆయుధాన్ని నోట ధరించిన ప్రతి వాడూ నాలాంటి వాళ్ళనిలాగే హేళన చేస్తుంటాడు. వాళ్ళెలా తర్వాతి తరాలకి ఆస్తులు సంపాయించిపెట్టాలని తాపత్రయ పడ్తున్నారో, మీరలాగే సమానత్వాన్ని సంపాయించి పెట్టాలని తాపత్రయంపడ్తుంటారు. ప్రస్తుతంలో జరిగేదీ, జరిగేదీ ఏమిటో ఎవరూ ఆలో చిస్తున్నట్టు కనపడదు. నా మటుకు నాకు ముందు ముందుగా ఓ మనిషి తను వ్యక్తి గతంగా సాధించగల్గిందీ. ఆచరించ గల్గిందీ ఏమిటో నిర్ణయించుకుని దానికి కట్టుబడి వుండాలన్పిస్తుంది. తన మటుకు తను అయిడియల్‌గా, తనే ఓ ఎగ్జాంపుల్‌గా వుండగల్గితే చాలు. సమష్టిగా చెయ్యగల్గిం దానికి పునాదివేసినట్లే మా ఇంట్లో మాకేం ఆస్తులు లేవు పంచుకోడానికి. మా చిన్నా న్నలా మా నాన్నకి అంత తాపత్రయమూ లేదు. డిగ్రీ చేతికిప్పించి ఊరిమీద వది లేస్తే తన స్వశక్తితో, తెలివితేటల్తో పైకొచ్చాడు మా అన్న. వాడిమీద అసూయ పడనా? వాడి ఆస్థిని కొల్లగొట్టుకు తెచ్చు కోనా? నాకూ అదే డిగ్రీ యిప్పించాడు నాన్న. నా సత్తా నేను చూపించుకోవాలిక. మా నాన్నే నాకు ఆదర్శం. నా పిల్లలకి నేనాదర్శమైతే చాలు— ప్రతివాళ్ళూ అలా అనుకుంటే చాలని నామటుకు నేనను కుంటాను." —

"అవున్నా అబ్బీ! సరిగ్గా చెప్పావు! అంత కష్టపడి అంత పెద్దిల్లు కట్టకపోతే సింపుల్‌గా చిన్న డాబాయిల్లు వేసుకుంటే ఇంత లోనూ కట్టాల్సి వచ్చేది కాదు. అమ్మాయి, అల్లుడూ రావడానికీ బావుండేది. గోవిందుడి చదువుకి ఇంతకష్టపడాల్సొచ్చేది కాదని ఇప్పుడనుకుంటున్నా." —

ఉలిక్కిపడి తలలెత్తి చూశారు వాసూ, కామేశం. నిద్ర పట్టలేదేమో, ఎప్పుడొచ్చి కూచున్నాడో చిన్నానన్నగుమ్మంమీద రెండు చేతులమధ్యా తలపెట్టు కూచున్నాడు. వాసూకి భయమేసింది, చిన్నానన్న ఏమైనా నొచ్చుకున్నాడేమోనని.

"లోనింకా ఎన్నాళ్ళు కట్టాలి చిన్నానాన్నా? మేడ మీదొచ్చే అద్దె లోనుకీ.వాడి చదువుకీ సరిపోదూ!" ఎలాగో సర్దుకుని అడిగాడు.

"ఎన్నాళ్ళేమిట్రా ఎన్నేళ్ళ నుంచి కడ్తున్నాను? వచ్చేయేటికి పూర్తవుతుంది. అప్పటి కయిదేళ్ళ సర్వీసుంటుంది నాకు. అప్పటికి గోవిందుడి చదువూ ఓ కొలిక్కి వస్తుంది. సర్వీసులో చివరి అయిదేళ్ళయినా సుఖపడ్తానని ఆశ.అదీవాడు ఏ పోస్ట్‌గ్రాడ్యు యేట్ కోర్స్‌కో వెళ్తాననక పోతేనని యిన్నాళ్ళూ అనుకునే వాణ్ణి! ఇక అనుకోన్లే. చెప్పావుగా! నా సుఖం నేనూ చూసుకుం టాను. పై చదువు కావాలంటే వాడి స్వశక్తితోనే వాడు చదువుకోవాలి!" —

"అహఁ. ఏదో వాదన్లోపడి ఎవెటో వాగాయానేంఅనుకోకు చిన్నానాన్నా!ఎంత సేపై కూర్చున్నా వేమిటి.. నిద్రపట్టలేదా?" గిల్టీగా అన్నాడు వాసు

"ఎంత సేపేమిట్రా.. మిల్క్ వ్యాన్ వచ్చేంటుంది. పాల పాకెట్ తేవాలి మీరిక నైనా పడుకోండి కాస్త తెల్లారేదాకా"- అంటూ లేచాడు చిన్నానన్న. ⊙

## MARRIED LOVE
## లేక
## పెళ్ళి ప్రేమ

ప్రతి సాయంత్రం
ఆత్రంగా గేటు దగ్గరే
ఎదురొస్తోంది మా ఆవిడ
పాపం! పోపులు కలవని కూరలా కురులు చెదిరి
అస్తవ్యస్తపు టాలోచనల్లా బట్టలు నలిగి
నేరుగా వంటగది నుంచి—
తీరని ఆశల్లా అమ్మాయిలు
గేటు ఆకుల్ని వేళ్ళాడుతూంటే
నా పాతకారు లోనికి దూసుకుపోతూంది
అంతలోనే నా సంచీ
లంచిబుట్టా మా అమ్మాయిల
హస్తాల నలంకరిస్తాయి
హమ్మయ్య! ఆ రోజు పని ముగిసి
కమ్మగా యిల్లు చేరినట్టే
అవునుగదూ
రోజంతా వీళ్ళని మరిచేపొయ్యా
అయితే యిప్పుడే హఠాత్తుగా గుర్తొస్తున్నది
మళ్ళీవాళ్ళని హతాశుల్ని చెయ్యాలి!
అర్థరహితమైన పానశాలా ప్రస్థానానికి
ఆ సాయంత్రా న్నింతకుముందే వాగ్దానం చేశాను.
శ్రీమతి అందించిన కాఫీలోని వెచ్చదనం
నా అచేతనపుటూహల్లో చప్పగా చల్లారిపోయింది
అమ్మాయిల పాఠశాలా గాథల మధుర వాక్సుమాలు
నా చెవుల్లో సీసపు ముద్దల్ని తాకి సోలిపోతున్నాయి
దూరంగా వాళ్ళు.దూరదూరంగా నేను
వెదుకుతూన్న చేతులే చీకట్లో దగ్గర
రాగభావనా జలతరంగాల్ని వెనక్కినెట్టి
ప్రవాహంతో ముందుకు పోవాలి
ఈ రాత్రి కూడా వారిని నిరాశలో ముంచాలి!

ఆంగ్ల మూలం : శ్రీనివాస్ రాయప్రోలు
అనువాదం : 'అపార'

---

తండ్రి :- ఏరా. ఇవ్వాళ ఒక్క బిందె నీళ్ళు తోడలేదేరా?

కొడుకు :— మీ పిచ్చిగానీ నాన్నా. బిందెలెక్కడైనా నీళ్ళుతోడతాయా?

—ఎం. కమలాకాంత్, విస్సన్నపేట

ఇద్దరు మిత్రులు తమ కలల గురించి ముచ్చటించుకుంటున్నారు.

"నిన్న రాత్రి నాకు అమెరికా వెళ్ళినట్లు కల వచ్చింది." అన్నాడు మొదటి మిత్రుడు.

"నా కలలోకి శ్రీదేవి వచ్చింది ఆమెతో మాట్లాడుతూంటె మా వద్దకు జయప్రద నడుచుకుంటూ రావడం జరిగింది" అన్నాడు రెండోవాడు.

"అయ్యో. నాకుఫోను చేస్తే ఎంత బాగుండేది" అన్నాడు మొదటి మిత్రుడు.

"చేశాను. కాని ఏం ప్రయోజనం? నువ్వు అమెరికా వెళ్ళావని మీ వాళ్ళు అన్నారు." అన్నాడు రెండోవాడు.

—బద్దిగం పాండురంగారెడ్డి, కరీంనగర్

---


*For Your Legal Needs in the Tri-State Area*

**RADHIKA S. NAGUBANDI**
**ATTORNEY AT LAW**

49 Maple Avenue, New City, NY 10956

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Law, Andhra University, India*

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY

(914) 634-3696 — (914) 634-4004 (evenings)



# Happy New Year Compliments of

# Burra International, Inc.

**Investment • Marketing • Consulting**

## 7 West 18 Street
## New York, NY. 10011

02845 0185



CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 212-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS,NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE
VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

Topic of the month

## EVOLUTION _ GIANTS

There are several kinds of giants in the animal kingdom. One type, is that of individual giant which occurs as a freak of nature. Another type is due to overactivity of a particular harmone from pituitary gland. Yet another type is a species variant, and is called as giant only because, the members of this particular group are much bigger than the commonly seen smaller members; e.g., "giant" squirrels, "giant" spiders, etc. Another kind of giants, the msot specatcular of all, consists of animals, like elephant, giraffes, rhinos etc. These are 'large' in the absolute sense.

Increase in absolute size is one of the most widespread trends in animal evolution -including man. There are giant squids in the invertebrate kingdom, giant mammals (wh-les), and in the past, giant reptiles (dinosaurs). It is true, that there is undoubtedly an evolutionary advantage in being slightly larger than one's contemplories. The process or mechanism by which evolution, takes place, called 'natural selection' always favours the larger ones and reject the smaller ones. In this way, each new generation, the offspring of the larger generation will carry the genetic material for a larger size and thus gets 'assimilated' into the speicies. The results of such natural selection can be seen from study of the fossils found- the modern horse, is a giant compared with its ancestor, the tiny terrier-size Hyracothorium, 60 million years ago. So also man ! Generally speaking, bigger or giant animals live longer, as they are less likely to be attacked by predators, have bigger brains, and so more intelligent. This is true in both herbivorous and carnivorous animals.

The two big disadvatages by being"big"are : One, they require enormous amounts of food and the second, is the problem of controlling the body heat. The first one may not be a real disadvatage, especially in tropics, where there is plenty of foliage for herbivorous animals, and the sea for aquatic big animals, but time has proved that this may be the only reason for extintion of species : just simply lack of food for all the big animals of a particular species. As you know, body temp for most mammals is more or less around 98.0 F (including man) but maintaining this temparature involves regualtion of heat gain versus heat loss. All mammals generate heat by burning up food as fuel to power the body's activities, like breathing, heart beat, muscular movements etc. Heat loss occurs by conduction, evoporation and radiation. In mammals, most of the heat loss is by evaporation of sweat. The bigger the animal, more heat is produced, but there is less surface area for evoporation of heat, so much so, the mammal has to resort to other methods of heat loss. That is why animals like hippopotomos prefer to stay in water all the time when the sun is up - they have hardly any sweat glands on their skin, and come out when it is cool or at nights.

Mankind has grown with a profound respect for bigness. From times immemorial, man has greatly appreciated high mountains, big buildings, pyramids, giant animals and tall men, simply because they are big. Parents of big babies, feel great; and all children 'tall-for-age' are a source of pride to their parents, until the son becomes six feet six and is demanding king-size bed, and XL clothes, or the daughter is so tall that her boy-friends or husband all look 'smaller'. Clearly there are advatages and disadvatages.

Whatever it is, all of you must have noticed the our children growing in this country, and even in India, are generally 'bigger' than the same age kids of yester generation. May be it is the food, may it is the 'freedom' from diseases, that has lent this helping hand to the natural evolution that is taking place constantly. May be one day eight feet men and women will be a common occurance on this earth !

Or, are we facing extinction, like all other giant animals have faced ? Almost all the 'big' animals are in the process of extinction and are being 'saved' by preserving them in selected areas. It is not to wrong to think, that mankind may face an extinction, either due to the process of natural selection or due to scientific advances and star-war fights, nuclear bombs etc., and the next evolutionary race, someone or something superior to mankind, will take care of mankind and 'preserve' in some selected areas !

K.V.Rao.

QUIZ | new type quiz | get smart quiz | slogan quiz | "K.V.R"

Here are some frequently used advertisement slogans. See, if you can quickly remember who uses the particular slogan. For example : "Delta is ready when you are" is used by Delta Airlines. This quiz starts with easy ones and as it goes, become somewhat increasingly difficult.
Here are 20 slogans. TIME ; 20 Seconds. If you do all 20 in 20 seconds, you are too smart. If you take longer than 30 sec. or answer only 15 correctly, you need to 'improve' your advertisement knowledge !
1. "Delta is ready when you are". 2. "Reach out and touch someone". 3."We earn our wings everyday" 4. "Fly the friendly skies". 5. "You watch our P's and Q's". 6. "Quicker pick'r up". 7. "Everyday is a sale day". 8. "Give us 22 minutes and we will give you the world". 9. "Good to the last drop". 10. "Finger licking good". 11. "New York's Picture Newspaper". 12. "All the news that is fit to print". 13. "We always beat the competitior's price". 14. "Circuit City". 15. "2 hours and 49 civilised minutes". 16. "You cann't beat the experience". 17. "Your family store". 18. "Slightly ahead of our time". 19. "A world of flavor in low tar". 20. "Something special in the air".

Answers : 1. Delta Airlines. 2. A.T.&T. 3. Eastern Airlines. 4. United Airlines. 5. A & P supermarkets. 6. Bounty towels. 7. Many stores and supermarkets use this slogan (given as a 'catch').8. WINS news 1010. 9. Maxwell House coffee. 10."Kentucky Fried". 11. Daily News. 12. New York Times. 13. Newmark and Lewis appliance stores. 14. Lafayett radio and electrical stores 15. Amtrak railways, while advertising their trips to Washington from New York. 16. PANAM airlines. 17. Mays departmental stores. 18. Panasonic radio and other appliances manufacturer. 19. Merit cigarettes. 20. American Airlines

.................

READERS ARE REQUESTED TO CONTRIBUTE SIMILAR NEW TYPE OF QUIZES.

*****************************************************************************

The monthly article on income_tax/income producing plans etc. could not be included as the columist Mr. Dama is out of station.

• 3 LOCATIONS • CALL FOR HOURS

AMERICA INDIA TRADERS INC.
INDIAN GROCERIES

ISELIN
HOURS
MON.-FRI. . 3:30-8
SATURDAY . . 11-5
SUNDAY . . . . 11-5

WE CARRY SHAMIANA SWEETS FOR PARTIES!

Sign Of AIT Quality Products

NEWARK
799 SANFORD AVE.
NEWARK, N.J. 07106
(201) 374-7878

NEW YORK
139 DIVISION ST.
OFF CANAL STREET
NEW YORK, N.Y. 10002
(212) 349-6378

ISELIN
1355 OKATREE RD.
ISELIN, N.J. 08830
(201) 283-2142

038450285

Answers to Telugu Jyothi's 20 questions of this month.

1. Mr Charles Philip Brown, born in Calcutta, India to English parents, went to England, after the death of his father, returned to India in 1817 as East India Civil Service employee. Born on 11.10.1798, he was the second son of Mrs and Rev David Brown. He learnt Telugu at Madras in 1817 and from then, he mastered the Telugu language, did a lot of research and wrote about his researches on Telugu language and he even wrote poems in Telugu. He translated Vemana's poems and called them as "The Verses of Vemana" and got it published.
2. Charles Lindberg was honored by Time magazine as the Man of the year in 1927, following his solo flight on May 20-21 same year, across the Atlantic. Total flight 33 hours 30 mts. Left Roosevelt Field, L.I, NY, at 7.52 am and landed atLe Bourget Air Field, Paris at 5.24 pm next day (New York time). Do you know he won Pultzier Prize for his book "The Spirit of St Louis". Incidentally, that's the name of his plane also.
3. Until recently Chicago's biggest lotto prize, 26 million was the largest money prize ever offered. Spain in a recent Christmas 1984 lottory offered .. hold your breath .. 73.5 million dollars (equivalent) and this lottery was opened about 2 months before closing date (12/15/84) The ticket costed some $ 147.00 (equivalent) and many 'groups''bosses' Companies bought the ticket as it was 'very costly' as per the living standards. The happy news, is that 63 people won the prize and shared it, and in turn, the bosses, company employees, groups shared again amongst themselves and had a nice christmas !
4. Wall Street Journal, New York, with a total daily circulation of about 2,081,993 on every working day. New York Daily News (1,332,9741) with its headlines always of sensational type,was far too behind, followed by L.A.Times (1,057,536) and New York Times (970,051). Information about Chinese dailies is not available.
5. Elizebeth Ann Duncan, 58 years old, was executed on 8.8.62 at San Quentin CA, for arranging the murder of her pregnant daughter in law. Executions of females is a very rare event in any country, even where ERA is okay !
6. General Dwight Eisenhover (US President from 1952 to 1960) popularly known as "Ike", felt that nobody should try to aspire to become President after his 70th year. He was 70 years old when he left the office and he was the first one to be effected by the 22nd amendment of US constitution which limited President's term of office to two !
7. Grand Canyon, Nevada. The Colarado river, said to have flown for millions of years, almost in the same fashion as it is doing now, has produced so much erosion that the bed of the river in some places, is as much as 1600 meters deep. After the construction of the Glen Canyon Dam in 1963, the course of the river has not changed, but the ferocity and the erosion has decreased consideerably. The Grand Canyon measures 6 to 29 meters in width, 1600 meters in depth in some places, and is about 350 meters long. One has to see it to appreciate it ! It is a natural wonder.
8. Monster Pig is a freak of nature. It was exhibited in London, England in 1920's, weighed 2800 lbs and was about 9 feet long !
9. You guessed it right ! Giraffe ! It has usually a blood pressure of 260 by 160 mm Hg as against man's normal blood pressure of 120 by 80 mm Hg. That much pressure is required to pump the blood against gravity into the brain ! To withstand such a pressure, the blood vessels of the neck and brain, are extremely thick, but elastic. Also the cerebro-spinal fluid, surrounding the brain, gives some cushion effect, and prevent them from bursting.
10. The humming bird, weighing less than a dime, is the smallest or lightest one to fly, whilemute swan, weighing about 30 lbs, is the heaviest bird to fly. Birds heavier than that, like ostrich, emu, rhea etc, have grown so large, that they simply can not get off the ground !
11. The elephant bird of Madagascar has very tiny wings and is about 10 feet tall and weighs about 1000 lbs. The moa of New Zealand, with all the wing structure lost, in adult life, is about 12-13 feet tall and weighs about

continued on page no 26

Telugu Jyothi Questions and answers (continued from page no.25)

500 lbs. These can be seen in some of the zoos here in USA.

12. Walter Winchell narrated the world famous TV series "Untouchables", of 1959-63 shows and frequently re-run. The stories surround anecdotes of federal group of crimefighters under U.S.treasury, against (Italian) mobsters. Don't miss this show if you come across this.
13. The most-ever viewed TV show until 1984, was "Who shot J.R.?" of the 'Dallas'series. Some 85%of the viewers have watched it all over the world. In 1984, the TV show, "Last episode of M.A.S.H." of MASH series was seen by some 87.5% of all viewers all over the world - about 95 million people !
14. Plague or black plague, with germs spread by rodents (rats), makes a patient very dark, due to respiratory problems. Tuberculosis, which also used to spread very fast, due to very insanitary condtions and lack of knowledge, used to make affected persons very white (anemic) due to poor appetite, due to the tuberculosis itself. Hence nicknamed 'white plague'.
15. Mt Marcy near Lake Tear of the Clouds County.
16. Miss Helen Wills, one of the most non-smiling persons in tennis.
17. British Honduras are now called Belize. It is known for its marine and wild life, its rain **forests**, and its pre-Columbian culture - Mayan ruins.
18. San Bernardino with some 20,100 sq miles. Incidentally, do you know the smallest county ?..... Manhattan with 22 sq miles. Yet, it is the richest, costliest and most active county.
19. Mt Mc Kinley, Alaska (20,300 ft) as compared to Mt Everest, Nepal (29,200')
20. Certainly not President Reagen nor the tax payers ! It is the Republican party (National Committee) who pay for all the Christmus cards and gifts.

కామాక్షి మనసు మంచిది .... చాల మంచిది. స్నేహితురాళ్ళంతా కొంచెం 'భోళా' మనిషి అని కూడా అంటారు. చదువులో ఫస్ట్ క్లాసులు రాకపోయినా మీడియమ్ స్టాండరులో ఓపట్టా పుచ్చుకుంది ప్రక్కనే టైపు, షార్ట్ హ్యాండ్ కలుపుకొని ఓ పెద్ద కంపెనీలో ఓ చిన్న ఉద్యోగం సంపాయించి. ఆ తర్వాత ఓ మనసున్న "మనిషి"ని అతి నిరాడంబరంగా పెళ్ళి చేసుకుంది.

చేయి, చేయి కలిపితే "దోసిలి" అయినట్లు ఓ చిన్న యింట్లో ఆ నవ దంపతులు ముచ్చటైన కాపురం పెట్టి గుట్టుగా కాలం గడపసాగారు వీధివారంతా వారిని చూసి "మంచి జంట" అనుకున్నారు.

ఓ ఆదివారం ఉదయం తలంటి పోసుకొని కురులు చిక్కు తీస్తున్న కామాక్షి చెవుల్లో వీధినుంచి ఓ మైకు పాట గింగురుమంది—"చీరగట్టి సింగారించి...." అర క్షణంలో పాట ఆగి వెంటనే ఓ దండకం వినవచ్చింది "మహిళలకు శుభవార్త! నగరంలోని "సంతర్ మంతర్" ప్యాలెస్‌లో "అంతర్" గ్రూప్‌వారి చీరల ఎగ్జిబిషన్ జరుగుతూంది వెల బజారు ధరలో మూడో వంతు మాత్రమే! తప్పక విచ్చేయండి.... మీకే తెలుస్తుంది...."

మైకు బండి ముందుకు సాగిపోయింది. కామాక్షి కళ్ళు మెరుస్తూ భర్తవైపు చూశాయి. తను నవ్వుముఖంతో తలాడించాడు. అంతే సాయంకాలం చల్ల బడగానే "సంతర్ మంతర్" దారి పట్టింది.

ప్యాలెస్ లోపల అడుగు పెట్టింది కామాక్షి మిరుమిట్లు గొలిపే వెలుగులో జిగేల్ జిగేల్ మనే చీరలు!

చుట్టూ కలియ తిరిగింది

"అబ్బ, ఎన్ని వెరయిటీలో!" అనుకుంది.

ఒక కౌంటర్ ముందు ఆగింది. కొన్ని చీరలు తిప్పి చూసింది.

"షోలెస్ చీరలమ్మగారూ!" అన్నాడు కౌంటర్ బోయ్.

కామాక్షి అర్థం కానట్లు అతని ముఖంకేసి చూసింది.

"షోలెస్ వెరైటీ అండీ! అంటే ఈ చీరలు ఎక్కువ చూడకుండానే కొంటారు. చాల మంచి వెరైటీ!" అన్నాడతను.

చీరలు కొన్ని తిరగేసి చూసింది. బాగానే వున్నవనిపించాయి.

ధర అడిగింది

"నలభై అయిదు!" అన్నాడతను.

కామాక్షి ముఖంలో కొంత ఆశ్చర్యం చోటుచేసుకుంది.

అది గమనించి మరల అన్నాడతను— "నలభై అయిదు రూపాయిలమ్మగారూ! పోనీ నలభై వేసుకోండి. బజారులో నూట యాభయి ఉంది దీని ధర!"

## కామాక్షి-కొత్తచీర....

నిజమే! బయట షోరూముల్లో అలాంటి చీరలు దాదాపు నూట యాభయి పలుకుతున్నాయి.

"ఇంత తక్కువ ధరకు మీకెలా గిట్టుబాటవుతుంది?" కుతూహలంగా అడిగింది.

"మాది కొత్తకంపెనీ అండి! అడ్వర్టయిజ్‌మెంటుకిగాను ముందుగా దేశవ్యాప్తంగా ఎగ్జిబిషన్‌లు పెట్టాము. రెండు నెలలు గడిస్తే మా కంపెనీ కూడ పాప్యులారిటీ అందుకుంటుంది. అప్పుడు ఈ చీర ఖరీదు కూడ నూటయాభయి తాకుతుంది ప్రస్తుతం దాదాపు నష్టాని' అమ్ముతున్నామన్నమాట!" వివరించాడతను.

చివరకు తనకు బాగ నచ్చిన చీర సెలెక్ట్ చేసింది కామాక్షి— లేత గులాబీ రంగుపై పింక్ కలర్‌లో దాని పువ్వులు పర్చుకున్నాయి. థిక్ బ్రౌన్ కలర్‌లో మామిడిపిందెల బోర్డర్.

"సింపిల్ అండ్ అట్రాక్టివ్!" అనిపించింది.

మనీ కౌంటర్‌లో యాభయి రూపాయిల నోటు యిచ్చింది చీర ప్యాకెట్‌తోపాటు పదిరూపాయిలు తిరిగి యిచ్చాడతను.

ఇల్లు చేరిన కామాక్షి ఆ చీరను చాల మురిపెంగా మరోసారి చూసుకుంది. పండుగల కోసమని అట్టిపెట్టకుండ మరు రోజు ఆఫీసుకు కట్టుకెళ్ళింది. రెండు రోజుల తర్వాత ఆ చీరతోనే సినిమా చూసింది.

తిరిగి ఆదివారం వచ్చింది.

చీరను ఒకసారి నీళ్ళలో జాడిస్తే బావుంటుందనుకుంది కామాక్షి.

మిగతా బట్టలతోపాటు నానబెడితే వాటి మురికి, రంగు కొత్తచీర కంటుకుంటాయని వేరే బొక్కెనలో కొంచెం వాషింగ్ పౌడర్ వేసి నానబెట్టింది

సరిగ్గా పావుగంట గడిచింది.

ముందుగా కొత్తచీర పిండి, ఆ నీళ్ళలో మిగతా బట్టలు పిండుదామనుకుంది. పెరట్లో నవ్వుతున్న తెల్లగులాబీల వైపు చూస్తూ బొక్కెనలో చెయ్యి పెట్టింది కామాక్షి.

ఆశ్చర్యం! చేతికి చీర తగల్లేదు.

"ఇంతలోనే ఏమయిందా!" అని బొక్కెనలోకి చూపు మరల్చింది.

షాక్ తిన్నట్లనిపించింది.

ఓ కొత్తరకంపాకంలాగా అనిపించింది. చేతితో దేవి చూసింది సన్నని సేమ్యా తీగల్లాంటి దారాలు తేలియాడుతున్నాయి.

"పాయసం"లో (బొక్కెనలో) చేయి అట్లాగే ఉండిపోయింది. కళ్ళు కొంచెం బైర్లు కమ్మినట్లున్నాయి. అక్కడే కూర్చుంది కామాక్షి.

"ఎగ్జిబిషన్‌లో. బట్టలు తొందరపడి కొనరాదు" — లోగడ ఓ స్నేహితురాలు అన్నమాటలు లీలగా వినిపించసాగాయి.

—కెప్టెన్ షేక్ మౌలాలీ



### వృథా

ప్రతి సంవత్సరమూ
ఈ గోడలకు
వెల్ల వేస్తున్నా
ఒక్కటీ మెరవదేం ?

—ఎస్. మునిసుందరం

# COME SEE INDIA THROUGH OUR EYES.



India. Exotic. Mysterious. A land like no other.

White tigers. Pink cities. Sacred rivers. Enchanted days and nights.

The incredible variety of India is matched only by the incredible variety of Air-India tours.

Tours to match your desires and interests.

We have a lot more tours than anyone else because, obviously, no one knows India like we do.

Ask your travel agent or fill in this coupon.

We'll be seeing you.

**AIR-INDIA**
400 Park Avenue, New York, NY 10022
Tell me all about your India tours.

Name ______________________

Address ______________________

City, State, Zip ______________________

Phone ______________________

My travel agent is ______________________

**The Festival of India is coming to the USA in 1985-1986**

एअर-इंडिया **AIR-INDIA**

TOLL-FREE RESERVATIONS
Continental U.S. 800-223-7776; N.Y. City 212-751-6200

# THE TELUGU FINEARTS SOCIETY

తెలుగు కళా సమితి
సగర్వంగా సమర్పించు

# క్రోధన ఉగాది వేడుకలు

**PLACE: CONACKAMACK MIDDLE SCHOOL** — DATE: మార్చి 30, 1985
WITHERSPOON Rd. PISCATAWAY, N.J — TIME: 3- P.M.

ఆరోజు సాంస్కృతిక కార్యక్రమాలలో ముఖ్యంగా నాటిక [ ఆదివిష్ణు గారి రచన], హాస్య నృత్యం, పాటలు, శ్రీమతి లింబారావు, శ్రీ శంకరరావు గార్ల ఆధ్వర్యంలో పంచ వీణా గోష్ఠి, ధ్వన్యనుకరణ మొదలైన ఎన్నో కార్యక్రమాలు నిర్వహించ బడతాయి. ఈ కార్యక్రమాలలో పాల్గొన దలచిన ఉత్సాహవంతులు ఎవరైనా శ్రీమతి విజయ చలికొండ [(201) 873-2420] గారిని సంప్రదించండి (Feb. 10 లోపుగా). కార్యక్రమానంతరం విందు భోజనం. మరికొన్ని వివరాలు వచ్చే సంచికలో!!

FOR INFORMATION CALL: DR. R.K. JONNADA [(201) 267-1764], DR. K.V. RAO [(718) 886-4647], MRS. VIJAYA CHALIKONDA [(201) 873-2420].

ADMISSION BY DONATION:
ADULT MEMBERS: $5 ADULT NON-MEMBERS: $6 STUDENTS: $3
CHILDREN (10-18): $3 CHILDREN BELOW 9 YEARS FREE.

DIRECTIONS:

ON 287 NORTH: TAKE SOUTH RANDOLPHVILLE ROAD - AFTER RAMP- MAKE RIGHT - AT THE LIGHT MAKE LEFT ON NEW BRUNSWICK ROAD - AFTER 3/4 MILE IT BECOMES HOES LANE - MAKE RIGHT ONTO PARK AVENUE BETWEEN METUCHEN SAVINGS BANK AND YMCA -FIRST RIGHT ONTO WITHERSPOON ROAD - FIND SCHOOL ON RIGHT.
ON 287 SOUTH: TAKE POSSUMTOWN ROAD EXIT - AFTER RAMP RIGHT - AT LIGHT MAKE A LEFT ONTO CETENNIAL AVENUE - AT LIGHT MAKE A RIGHT ONTO HOES LANE - FIFTH OR SIXTH LIGHT MAKE RIGHT ONTO PARK AVENUE (BETWEEN METUCHEN SAVINGS BANK AND YMCA)-FIRST RIGHT ONTO WITHERSPOON ROAD - 1/8 MILE SCHOOL ON YOUR RIGHT.
FROM NEW YORK: VERRAZANO BRIDGE TO RT 278 TO RT 440 SOUTH TO OUTER BRIDGE CROSSING TO RT 287 NORTH OR- LINCOLN OR HOLLAND TUNNEL TO N.J. TURNPIKE TO EXIT 10 TO RT 287 NORTH - GARDENSTATE PARKWAY SOUTH TO EXIT 130 (RT 1 SOUTH TO RT 287 NORTH)-GARDENSTATE PARKWAY NORTH TO RT 287 NORTH.


# DOCTORS & DENTISTS

ALWAYS WANTED TO OWN A COMPUTER TO MANAGE YOUR PRACTICE!

OUR MEDIPAX IS THE ANSWER, AT AN AFFORDABLE PRICE TO DO

* PATIENT BILLING, INSURANCE CLAIMS & CROSS-BILLING
* DAILY, MONTHLY & YEAR-TO-DATE FINANCIAL REPORTS
* STATISTICAL REPORTS BY PROCEDURES & DIAGNOSTICS
* AGING OF PATIENT BALANCES & A LOT LOT LOT MORE!!!

AT THE TOUCH OF A FINGER AND IS AS EASY AS "ABC" TO USE.

OR CUSTOMIZE MEDIPAX TO SUIT YOUR PRACTICE & SPECIALITY

WE GUARANTEE ON SITE SERVICE FOR OUR SOFTWARE.

MEDIPAX SOFTWARE RUNS ON THE POPULAR IBM MICRO COMPUTERS

FOR A FREE DEMONSTRATION AT YOUR PREMISES

CALL
201-287-3163 201-561-5491 201-787-6318

# MICROPAX INC.,

101 RODAK CIRCLE, EDISON, NJ 08817


03845 0285